# నేడు విద్యాసంస్థల బంద్‌కు పిలుపు



ప్రజాపక్షం/ఎల్లారెడ్డిపేట :రాష్ట్రంలో ఫుడ్‌పాయిజన్‌కు వ్యతిరేకంగా విద్యాసంస్థలు శనివారం బంద్ పాటించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు జూలపల్లి మనోజ్‌కుమార్ పిలుపునిచ్చారు.విద్యార్థుల ప్రాణాలు పోతున్న పట్టించుకోరా అని విద్యాకమిషన్ ఏం చేస్తుందని విమర్శించారు.గురుకుల,సంక్షేమ హాస్టల్లు జిల్లా పరిషత్ స్కూళ్ళ లో మధ్యహ్నాం భోజనం అధ్వన్న స్థితిగా తయారైందని అన్నారు.సెప్టెంబర్ 30 అన్ని విద్యాసంస్థలు బంద్ పాటించాలని మీడియా ప్రకటన చేశారు.కార్యక్రమంలో సాత్విక్,సంతోష్ ఉన్నారు.


ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
కరీంనగర్ సిరిసిల్ల పెద్దపల్లి జగిత్యాల నిర్మల్
ఆదిలాబాద్ మంచిర్యాల నిజామాబాద్ కామారెడ్డి
శనివారం | 30 నవంబరు , 2024 | పేజీలు :07


# ప్రజాపాలన విజయోత్సవాలను ఘనంగా నిర్వహించాలి

## కలెక్టర్ వెంకటేశ్ ధోత్రే

ప్రజాపక్షం/ఆసిఫాబాద్ : ప్రభుత్వం చేపట్టిన ప్రజాపాలన విజయోత్సవాలను జిల్లాలో ఘనంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ వెంకటేశ్ ధోత్రే అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయంలోని కలెక్టర్ సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ దీపక తివారితో కలిసి జిల్లా అధికారులతో ప్రజాపాలన ప్రజా విజయోత్సవాలు నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో కొనసాగుతున్న ప్రజాపాలన విజయోత్సవాలను డిసెంబర్ 1 నుండి 9వ తేదీ వరకు ఘనంగా నిర్వహించాలని తెలిపారు. డిసెంబర్ 1వ తేదీన విద్యాశాఖ ఆద్వర్యంలో పాఠశాలల విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించి స్వీట్లు పంపిణి చేయాలని, సిఎం కప్ ఆటలు నిర్వహణకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. 2వ తేదీన జిల్లాలో ట్రాన్స్ జెండర్స్ కొరకు క్లినిక్ ప్రారంభించేందుకు ఏర్పాట్లు చేయాలని, 3వ తేదీన మున్సిపాలిటి ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయాలను విద్యుత్ దీప కాంతులతో అలంకరించాలని, వైద్య పరీక్షలు, కంటి పరీక్షల శిబిరాలు నిర్వహించాలని, పారిశుధ్య కార్మికులకు రక్షణ కిట్లు, పిపిఇ కిట్లు పంపిణి చేయాలని, మున్సిపల్ పరిధిలో సంవత్సరంలో చేపట్టిన పనుల జాబితా ప్రదర్శించాలని తెలిపారు. 4వ తేదీన పెద్దపల్లి జిల్లా కేంద్రంలో జరిగే కార్యక్రమంలో జిల్లాలో గ్రూప్ 4 ద్వారా ఎంపికైన అభ్యర్థులకు నియామక పత్రాలు అందజేయడం జరుగుతుందని తెలిపారు. 5వ తేదిన జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ ఆద్వర్యంలో ఇందిరా మహిళా శక్తి కేంద్రాల వద్ద, 6వ తేదీన జిల్లాలో గృహజ్యోతి ద్వారా



జీరో కరెంటు బిల్లులపై ప్రత్యే కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. 7వ తేదీన మున్సిపాలిటి, గ్రామ పంచాయతీలలో ప్రజా పాలన విజయోత్సవాలపై ప్రత్యేక ప్రచార కార్యక్రమాలు చేపట్టాలని, 8వ తేదిన వివిధ శాఖల ద్వారా కార్యక్రమాలు నిర్వహించాలని, 9వ తేదిన హైదరాబాద్‌లో జరిగే ప్రజా బహిరంగ సభలో జిల్లా నుండి 2 వేల మందిని తరలించేందుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రజాపాలన విజయోత్సవాల వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు అధికారులు సమన్వయంతో కృషిచేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# చాలీచాలని వేతనాలతో విధులు నిర్వహిస్తున్నాం

ప్రజాపక్షం/నిజాంసాగర్: తాము గత 15 సంవత్సరాలుగా సమగ్ర శిక్ష అభియాన్‌లో చాలీచాలని వేతనాలతో విధులు నిర్వహిస్తున్నామని సమగ్ర శిక్ష ఉద్యోగులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు శుక్రవారం నాడు నిజాంసాగర్ మండల ఎస్ఎస్ఏ ఉద్యోగులు తమకు పే స్కేలు అమలు చేయాలని, తమకు కనీస వేతనాలు అందరితో సమానంగా కేటాయించాలని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం తాము చేస్తున్న సేవలను గుర్తించక తమను చిన్నచూపు చూస్తుందని వారు పేర్కొన్నారు. రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు భోజన విరామ సమయంలో వారు నల్ల బ్యాడ్జీలు ధరించి మండల విద్యావనరుల కేంద్రం ముందు నిరసన తెలిపారు. ఈ కార యక్రమంలో రాజు, శ్రీధర్‌కుమార్, పంచాక్షరి, నర్సింలు, సునీల్, తదితరులు పాల్గొన్నారు.




# గ్రామపంచాయతీ ముందే ప్రమాదపు గుంత పట్టించుకోని అధికారులు



ప్రజాపక్షం/ముత్తారం : నిత్యం అధికారుల పర్యవేక్షణలో ఉండే సొంత భవనం ముందే ప్రమాదం పొంచి ఉన్నప్పటికీ అధికారులు చూసి చూడనట్లుగా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న తీరు పెద్దపల్లి జిల్లా ముత్తారం మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయం ముందు ఉంది. ముత్తారం గ్రామపంచాయతీ కార్యాలయానికి వెళ్లేందుకు ఉన్న దారి ముందే డ్రైనేజీ పై వేసిన కల్వర్టు పై భారీ గుంత పడి ఇనుప రాడ్లు పైకి లేచి ఉండడంతో పెను ప్రమాదం పొంచి ఉన్నప్పటికీ సంబంధిత అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న తీరుపై ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. గ్రామపంచాయతీ కార్యాలయానికి రోజుకి అవసరం నిమిత్తం వివిధ పనుల కోసం కార్యాలయానికి వందలాదిమంది గ్రామస్తులు వస్తూనే ఉంటారు. పిల్లలను మొదలుకుంటే వృద్ధాప్యంలో ఉన్నవారు సైతం వస్తారు. అయితే కార్యాలయానికి వెళ్లే ప్రధాన ద్వారం ముందే డ్రైనేజీ పైవేసిన కల్వర్టు చెడిపోయి భారీ గుంత పడి పోడడంతో ఆ గుంతలో పడితే పెను ప్రమాదం పొంచి ఉన్నప్పటికీ సంబంధిత అధికారులు మాత్రం పట్టించుకోవడంలేదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి ఎలాంటి ప్రమాదం జరగకముందే డ్రైనేజీ పై పడ్డ గుంతను పూడ్చాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# ఎల్ఐసి ఏజెంట్ల సమస్యల పరిష్కారానికి ఎఓఐ ధర్నా



ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి:ఎల్ఐసిలో ఏజెంట్ల సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఏజెంట్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా (ఏఓఐ) జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎల్.మంజునాథ్ డిమాండ్ చేశారు. ఏఓఐ ఆద్వర్యంలో స్థానిక ఎల్ఐసి డివిజనల్ కార్యాలయం ముందు శుక్రవారం నిర్వహించిన ధర్నాలో ఆయన మాట్లాడారు. క్లా బ్యాక్ ఆఫ్ కమిషన్ నిబంధనను వెంటనే నిలిపివేయాలని, ఏజెంట్లకు చెల్లించే మొదటి సంవత్సరం కమీషన్‌ను పాత పద్దతిలోనే చెల్లించాలని, ఇన్సూరెన్స్ ప్రీమియం మీద జీఎస్టీ విధింపును వెంటనే తొలగించాలని, పాలసీ తీసుకునేందుకు గరిష్ట వయస్సును 55 సంవత్సరాలకు పైబడి పెంచాలని ఆయన డిమాండ్ చేశారు. పాలసీలో మినిమం సమ్ అషూర్డ్‌ను రెండు లక్షల నుంచి ఒక లక్షకు తగ్గించాలన్నారు. అపరిష్కృతంగా ఉన్న ఇతర సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఎల్ఐసి యాజమాన్యాన్ని ఆయన కోరారు. ఈ ధర్నాకు మద్దతు తెలియజేసిన ఉద్యోగ సంఘం ఐసిఇయు కరీంనగర్ డివిజన్ అధ్యక్షుడు రామ్మోహన్‌రావు మాట్లాడుతూ యాజమాన్యం ఏజెంట్లతో చర్చించకుండా వారిని విశ్వాసంలోకి తీసుకోకుండా ఏకపక్షంగా నిర్ణయాలు తీసుకోవడం సరి కాదన్నారు. వెంటనే చర్చలు ప్రారంభించి సమస్యలు పరిష్కరించాలని, ఇన్సూరెన్స్ ప్రీమియంపై జీఎస్టీని తొలగించడానికి ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావలని డిమాండ్ చేశారు. ఏఓఐ స్టేట్ జనరల్ సెక్రటరీ తన్నీరు కుమార్, కోశాధికారి కొత్తపెల్లి రాంనర్సయ్య, కరీంనగర్ డివిజన్ అధ్యక్షుడు పి.రాజబాబు రెడ్డి, జగిత్యాల బ్రాంచి అధ్యక్షుడు రాజ్ కుమార్, గాదాసు శ్రీనివాస్, వి.వెంకటేశ్వర్లు, బి.తిరుపతి రావు, తిరుపతి, మహేష్, కుమారస్వామి, ముత్త రమేష్, భూమయ్య, సుధాకర్, శ్రీనివాస్ తదితరులున్నారు. ఇన్సూరెన్స్ కార్పోరేషన్ ఎంప్లాయిస్ యూనియన్ డివిజనల్ నాయకులు వామన్‌రావు, సూర్యకళ, బసవేశ్వర్, అనుపమ శ్రీలత ధర్నాలో పాల్గొని సంఘీభావం తెలిపారు.

# రైతు పండుగకు ఆహ్వానం

## రైతు వేదికల్లో సిఎం సభ ప్రత్యక్ష ప్రసారం

## కలెక్టర్ పమేలా సత్పతి

**ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి:**కరీంనగర్ జిల్లాలో ఈ నెల 30న రైతు పండుగ కార్యక్రమాన్ని నిర్వహించనున్నామని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఒక ప్రకటనలో తెలిపారు. రైతు పండుగ వేడుకల్లో భాగంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహబూబ్‌నగర్ జిల్లా నుంచి రైతులనుద్దేశించి శనివారం మధ్యాహ్నం 2 గంటల నుంచి ప్రసంగిస్తారని, ఈ కార్యక్రమం ప్రత్యక్ష ప్రసారం ఉంటుందని పేర్కొన్నారు. జిల్లాలోని 15 రైతు వేదికలలో ప్రత్యక్ష ప్రసార కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. జిల్లాలోని రైతులందరూ తమ గ్రామాలకు సమీపంలో ప్రత్యక్ష ప్రసారం నిర్వహిస్తున్న రైతు వేదికలకు పెద్ద ఎత్తున తరలి వచ్చి సీఎం ప్రసంగాన్ని వీక్షించాలని కలెక్టర్ కోరారు. చొప్పదండి, రామడుగు, గంగాధర, కొత్తపల్లి, గన్నేరువరం, తిమ్మాపూర్, చిగురుమామిడి, మానకొండూర్, హుజురాబాద్ రైతు వేదికలతో పాటు కరీంనగర్ రూరల్ మండలంలోని చామనపల్లి, శంకరపట్నం మండలంలోని కేశవపట్నం, వి సైదాపూర్ మండలంలోని సైదాపూర్, జమ్మికుంట మండలంలోని తనుగుల, వీణవంక మండలంలోని చల్లూరు, ఇల్లందకుంట మండలంలోని మల్యాల రైతు వేదికల్లో ఈ ప్రత్యక్ష ప్రసార కార్యక్రమం ఉంటుందని తెలిపారు. రైతులందరూ పాల్గొని ఈ ప్రత్యక్ష ప్రసారం వీక్షించి రైతు పండుగ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

# నేడు రైతులతో ముఖాముఖి కార్యక్రమం

**ప్రజాపక్షం/ ముత్తారం :** నేడు శనివారం మహబూబ్ నగర్ లో జరగబోయే రైతుల పండుగ కార్యక్రమం లో భాగం గా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవం త్ రెడ్డి ప్రత్యక్ష ప్రసారం, రైతులతో ము ఖాముఖి కార్యక్రమం ముత్తారం రైతువేదికకార్యాలయంలోమధ్యాహ్నం2.00 ఏ ర్పాటు చేయడం జరిగిందని ఈ కార్యక్రమాన్ని సన్న వడ్ల బోనస్, రుణమాఫీ గు రి ంచి జరగబోయే కార్యక్రమానికి మండల ంలోని రైతులు అందరూ హాజరు కావాల నిమండలవ్యవసాధికారిఅనూషకోరా రు.

# చిరుత దాడిలో మూడు మేకలు మృతి

**ప్రజాపక్షం/బోథ్:**బోథ్ మండలంలో చిరుత పులి సంచరిస్తుందని గ్రామస్థులు తెలిపారు.మండలంలోని బాబెర తాండలో గురువారం అర్ధరాత్రి మేకల మందపై చిరుత పులి దాడి చేసి మూడు మేకలను చంపేసింది. మేకల అరుపులతో గ్రామస్థులు మేల్కొనగా అలికిడికి చిరుత పులి పారిపోయిందని తెలిపారు. కాగా చిరుతపులి సంచారంతో ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారు. ఈ విషయాన్ని ఫారెస్ట్ అధికారి ప్రణయ్ కుమార్ ను అడగగా చిరుత పులి పిల్ల తప్పిపోయి వచ్చిందని అందరు జాగ్రత్తగా ఉండాలని తెలిపారు. కాగా చనిపోయిన మేకలకు సంబందించి తక్షణ సహాయం కింద బాధితులకు తన సొంత డబ్బులు ఐదువేల రూపాయలను ఆయన అందజేశారు.

# పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని అడిషనల్ కలెక్టరుకు వినతి



**ప్రజాపక్షం/ రామగిరి :** ప్రవేట్ పాఠశాల నిర్లక్ష్యంపై తక్షణమే చర్యలు తీసుకోవాలని అలాగే ప్రభుత్వా నిబంధనలు ఉల్లంఘిస్తున్న పాఠశాల అనుమతి రద్దు చేయాలని కోరుతూ శుక్రవారం పెద్దపెల్లి జిల్లా అడిషనల్ కలెక్టర్ దాసరి వేణు కు బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు మొల్మూరి శ్రీనివాస్ పటేల్ వినతి పత్రం అందజేశారు.ప్రభుత్వ ఉత్తర్వు జి.ఓ.ఎం.ఎస్.నం.01, తేది: 01011994 ప్రభుత్వ నిబంధనలకు విరుద్దంగా వ్యవహరిస్తున్న తీరుపై అలాగేకేంద్రం రూపొందించిన విధ్యాహక్కు చట్టం 2009 సెక్షన్ 121C ప్రకారం పేద విద్యార్థులకు 25% సీట్లు కేటాయింపు ఉల్లంగన పై సింగరేణి యాజమాన్యం సహకారంతో రామగిరి మండలం, సెంటినరీకాలనీలో నిర్వహించబడుతున్న వాణి సెకండరీ (ప్రైవేటు) పాఠశాలలో దాదాపు 1000 మంది విద్యార్థులు చదువుతున్నారని ఇందులో చాలా వరకు సింగరేణి కార్మికుల పిల్లలు, ప్రభావిత గ్రామల పిల్లలు, పేద పిల్లలు చదువుతున్నారు. ఎస్‌సి, ఎస్‌టి లకు ఉచిత విద్య మరియు బిసి, మైనారిటి, వెనుకబడిన తరగతుల వారికి తక్కువ ఫీజులు తీసుకోవాలనే ప్రభుత్వ నిబంధన ఉన్నప్పటికీ విధ్యాసంస్థ యాజమాన్యం తమ ఇష్టరాజ్యంగా విధ్యార్థులను దోచుకుంటూ, కనీస సౌకర్యాలు కూడా కల్పించడం లేదనీ ఉపాధ్యాయ, ఉపాధ్యాయునీలకు కనీస వేతనాలు ఇవ్వడం లేదను, పిఎఫ్ కటింగ్ కూడా చేయడం లేదనీ ఇట్టి విషయం పై పలుమార్లు సింగరేణి యాజమాన్యానికి ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదనీ అడిషనల్ డిఇఒపెద్దపల్లి, ఎంఇఒ రామగిరికి విజ్ఞప్తి చేసినా కూడా ఎటువంటి ఫలితం లేదనీ కావున మీరు 1000 మంది విద్యార్థుల బంగారు భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని వెంటనే డిఇఒ పెద్దపల్లి, రామగిరి, ఎంఇఒలపై చర్యలు తీసుకొని, ప్రభుత్వ నిబందనలను ఉల్లంగిస్తున్న స్కూల్ యొక్క అనుమతి పత్రాన్ని రద్దు చేయాలని ఈ వినతి పత్రంలో కోరారు.ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు మేరుగుశ్రీకాంత్ పాల్గొన్నారు.

# గొర్రెల కాపరుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడిగా రాములు

**ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్:**గొఱ్ఱెల కాపరుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడుగా పెద్దపల్లి మండలం పెద్దకల్వలకు చెందిన సలేంద్ర రాములు యాదవ్ ను నియమించినట్లు రాష్ట్ర అధ్యక్షులు పోచబోయిన శ్రీహరి యాదవ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారం తిరుపతి యాదవ్ తెలిపారు. రాష్ట్ర కార్యదర్శిగా వేల్పుల నాగరాజు యాదవ్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గా తాత రాజు యాదవ్ ల నియామకం చేసినట్లు పేర్కొన్నారు. జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల నర్సయ్య యాదవ్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సమావేశంలో రాష్ట్ర అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు మాట్లాడుతూ గొఱ్ఱెల కాపరులు ఆర్థికంగా ఎదగాలనే ప్రధాన ఉద్దేశంతో ఏర్పడిన సంఘమే గొఱ్ఱెల కాపరుల సంక్షేమ సంఘం అని అన్నారు. రాష్ట్ర ఉపాధ్యక్షులు పలమారు మల్లేష్ యాదవ్, గొడుగు రాజ కొమురయ్య, మామిండ్ల ఐలయ్య, జిల్లా ఉపాధ్యక్షులు బత్తిని లక్ష్మ ణ్ యాదవ్, దాడి చంద్రమౌళి యాదవ్, మెండే అంజయ్య యాదవ్, తమ్మినవేని కొమురయ్య యాదవ్, బండ నిఖిల్ యాదవ్, అల్లి సురేష్ యాదవ్, అమ్ముల భూమయ్య యాదవ్, తాతరాజు యాదవ్, కే. శ్రీనివాస్ యాదవ్, జంగ మహేందర్ యాదవ్,పోల్ రాజు యాదవ్, శంకర్ యాదవ్, సమ్మయ్య యాదవ్, మల్లెత్తుల నాగరాజు యాదవ్, నర్ల సాయి యాదవ్, బత్తుల లింగం యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

# దళితుల హక్కులు నేటికీ అందడం లేదు

## దళిత హక్కుల పోరాట సమితి జిల్లా కార్యదర్శి

**ప్రజాపక్షం/ చెన్నూర్:**77 సంవత్సరాల స్వాతంత్య భారతదేశంలో రాజ్యాంగం దళితుల కోసం పొందుపర్చిన హక్కులు నేటికి అందడం లేదని దళిత హక్కుల పోరాట సమితి జిల్లా కార్యదర్శి దేవి పోచన్న అన్నారు. శుక్రవారం మంచిర్యాల జిల్లా చెన్నూర్ పట్టణంలో ఏర్పాటు చేసిన సమావేశంలో అఖిల దళిత హక్కుల ఉద్యమ జాతీయ 2వ మహాసభలను జయప్రదం చేయాలని కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ తరతరాలుగా దళితులు అణచితవేత, అంటరానితనం, వివక్షత, దోపిడి పీడనాల కింద నలిగిపోతున్నారని అన్నారు. కుల వివక్షత, కుల నిర్మూలన కొరకు, ఎస్‌సి సబ్ ప్లాన్ దేశవ్యాప్తంగా అమలు చేయాలని, సబ్ ప్లాన్ నిధులు దారి మళ్లించకుండా స్వయం ఉపాధి పథకాలు అమలు చేయాలని కోరుతూ దేశవ్యాప్తంగా ఆందోళన పోరాటాలు నిర్వహించుటకు భవిష్యత్తు కార్యాచరణను రూపొందించుకొని, దేశవ్యాప్తంగా నిర్మాణ ప్రతిష్టను పెంపొందించుకోవడానికి 2025 జనవరి 5,6,7వ తేదీలో మహాసభలను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి నెన్నల సమ్మయ్య, నాయకులు బడికల మధునయ్య, దుర్గం శంకర్, గజ్జల తిరుపతి, మొగలి లక్ష్మ ణ్, పి. శ్రీనివాస్, సూత్రం నారాయణ, ఇరుగురాల ప్రశాంత్, ఏదల్ల శంకర్, సుంకర చందు పాల్గొన్నారు.

# అన్నదాన ట్రస్టుకు విరాళం అందజేత

**ప్రజాపక్షం/చొప్పదండి:**చొప్పదండి పట్టణంలోని శ్రీ వెంకటేశ్వర మణికంఠ ఆలయ అన్నదాన ట్రస్టు ఏర్పాటుకు చొప్పదండి పట్టణానికి చెందిన గుర్రం విజయలక్ష్మి చంద్రారెడ్డి కుటుంబ సభ్యులు రూ.54,116 లను ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ సంధర్బంగా ఆలయ చైర్మన్ బొడిగె వెంకటేష్ మాట్లాడుతూ శ్రీ వెంకటేశ్వర మణికంఠ ఆలయ అన్నదాన ట్రస్టు ఏర్పాటుకు దాతలు స్వచ్చందంగా ముందుకు రావడం అభినందనీయమన్నారు. దాతలు ఆలయ అభివృద్ధికి తోడ్పడాలని కోరారు. ఆలయ ప్రధాన కార్యదర్శి చేపూరి సత్యనారాయణ, ఉపాధ్యక్షులు బొడిగె వెంకన్న ఎన్నం మునీందర్, దండె సత్యానందం, పోరండ్ల భాస్కర్, కత్తి రమేష్, శ్రీనివాస్‌రెడ్డి, కమిటీ సభ్యులు, స్వాములున్నారు.

# వర్క్‌షాప్‌ను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలి




**ప్రజాపక్షం/రామగిరి:**రామగిరి మండలం సెంటినరీ కాలనీలోనిమంథని జెఎన్‌టియు ఇంజనీరింగ్ కళాశాలకు చెందిన సిఎస్‌ఇ, సిఎస్‌ఎం బ్రాంచ్లు రెండు రోజుల పాటు నిర్వహిస్తున్న మెషిన్ లర్నింగ్, బిగ్ డాటా జాతీయ స్థాయి వర్క్ షాప్ ను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని మంథని జెఎన్‌టియు ప్రిన్సిపల్ చెరుకు శ్రీధర్ రెడ్డి అన్నారు. శుక్రవారం కళాశాల ప్రిన్స్ పాల్ చెరుకు శ్రీధర్‌రెడ్డి ముఖ్యఅతిధిగా హాజరై వర్క్ షాప్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ పుస్తక పరిజ్ఞానానికి, పరిశ్రమ పరిజ్ఞానానికి చాలా వ్యత్యాం ఉంటుందని, ఇట్టి వ్యత్యాసాన్ని పూరించుకునేందుకు ఇలాంటి వర్క్ షాప్ ఎంతగానో దోహదం చేస్తాయన్నారు. ఎవరి ప్రమేయం లేకుండా కంప్యూటర్ ప్రోగ్రాం ద్వారా స్వతంత్రంగా నిర్ణయాలు తీసుకొవడం, సమస్యలకు సరైన సమాధానాలు ఇచ్చే సామర్థ్యాన్ని సంతరించుకోవడమే మిషన్‌లర్నింగ్ అని ప్రిన్సిపాల్ అన్నారు. వర్క్ షాప్ ఇతర కళాశాలలకు చెందిన 25 మంది విద్యార్థులు హాజరైనారు. మొదటి రోజున ఫైథాన్, మెషిన్ లర్నింగ్ పరిచయం, బేసిక్స్ను వివరించడం జరిగింది. హైద్రాబాద్ కు చెందిన సాఫ్ట్వేర్ ఇంజనీర్లు సాదిక్, జయసూర్య, అభి లెక్చర్తో పాటు మిషన్ లర్నింగ్ టూల్స్‌పై విద్యార్థులకు ప్రాక్టికల్స్ ద్వారా నేర్పించారు. కార్యక్రమంలో వర్క్ షాప్ కన్వీనర్ డాక్టర్ పి తీరుపతి, ఫ్యాకల్టీ కోఆర్డినేటర్లు కె శ్రీనివాస్ రావ్, ఎన్ వంశీ, అజ్మీరా నరహరి, జి శ్రీధర్, స్టూడెంట్ సమన్వయ కర్తలు సందీప్, సహస్ర, విద్యార్థులు పాల్గొన్నారు.

# ధాన్యాన్ని దళారులకు అమ్మి మోసపోవద్దు

## వ్యవసాయ అధికారి రామచంద్రం



**ప్రజాపక్షం /జగిత్యాల రూరల్ :** జగిత్యాల జిల్లా వ్యవసాయ అధికారి రామచంద్రం శుక్రవారం రోజున జగిత్యాల రూరల్ మండలం పోలాస గ్రామంలోని ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించి, సన్నరకం ధాన్యం కొనుగోలు గురించి పొలస గ్రామ రైతులకు వివరించడం జరిగింది. మన తెలంగాణ ప్రభుత్వం సన్నరకం దాన్యంకి క్వింటాలుకు 500 రూపాయల చొప్పున బోనస్ ఇస్తుందని, తొందరపడి రైతులు ఎవరు కూడా తక్కువ ధరకు ధానాయ్యన్ని దళారులకు అమ్ముకొని మోసపోవద్దని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రైతుల భరోసా కోసం ఇస్తున్న బోనస్ ని వినియోగించుకోవాలని ఈ సందర్భంగా జగిత్యాల జిల్లా వ్యవసాయ అధికారి రామచంద్రం తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల వ్యవసాయ మండల అధికారి తిరుపతి నాయక్, వ్యవసాయ విస్తరణ అధికారి రమ్య, పోలస ఐకెపి సెంటర్ నిర్వాహకులు, రైతులు పాల్గొన్నా రు.

# బాలికల పాఠశాలను తనిఖీ చేసిన తహసీల్దార్



**ప్రజాపక్షం/ సిర్పూర్ (టి):**సిర్పూర్ టి మండల కేంద్రంలోని ఆశ్రమ బాలికల పాఠశాలను తహసీల్దార్ ఆర్ శ్రీనివాస్ ఆకస్మీకంగా తనిఖీ చేశారు. శుక్రవారం తహసీల్దార్ కార్యాలయ సిబ్బందితో కలిసి పాఠశాలలో భోజన సమయంలో తనిఖీ చేశారు. తనిఖీల్లో భాగంగా విద్యార్థుల మధ్యాహ్న భోజన పదార్థాలను వాటి నాణ్యతను పరిశీలించారు. విద్యార్థుల మెస్‌లోని ప్రొవిజన్లనూ వాటి తయారీ తేదీలనూ తనికీ చేశారు. విద్యార్థులు నివాసగృహాల సముదాయాన్ని, మరుగుదొడ్లలతో పాటు పరిసరాలను పరిశీలించారు. అనంతరం అధ్యాపకులు, విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ఆయన వెంట ఆర్‌ఐ గోపాల్, ప్రిన్సిపల్ చంద్రకాంత్, వార్డెన్ సంగీత, పాఠశాల సిబ్బంది, ఉన్నారు.

# పశువైద్యాధికారి ఆకస్మిక తనిఖీ

**ప్రజాపక్షం/పెంచికల్ పేట్:**దేశవ్యాప్తంగా కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న 21వ పశు గణన కార్యక్రమంలో భాగంగా శుక్రవారం జిల్లా పశు వైద్యాధికారి సురేష్‌కుమార్ మండలంలో ఆకస్మీకంగా తనిఖీ చేశారు. పలు గ్రామాలలో పశుగణన చే స్తున్న ఎన్యుమరేటరిని కలిసి వారు సేకరిస్తున్న డేటాని పరిశీలించారు. ప్రతీ ఇంటి ఇంటికి వెళ్లి పశు గణన చేస్తూ వారి డేటాను ఎప్పటికప్పుడు ఆన్‌లైన్ లో చేర్చాలని రైతులతో పశు గణన పోస్టర్‌ని ఆవిష్కరణ చేసి పశు ఘణన కార్యక్రమం ప్రతీ 5 సంవత్సరాలకు ఒకసారి జరుగుతుందని చెప్పారు. అలాగే ఈ సంవత్సరం అక్టోబర్ 25 ను ండి 2025 ఫిబ్రవరి 28 వరకు నాలుగు నెలలు పశు గణన కార్యక్రమం కొనసాగుతుందని అన్నారు. ప్రతీ ఇంటి యజమాని పశు సంవర్ధక శాఖ నుండి వచ్చే ఎన్యుమరేటర్‌కి పశు సంపద ఉన్న, లేని విషయం వివరాలు ఇవ్వాలని సూచించారు. ఈ పశు గణన వల్లనే దేశంలో ఎన్ని కుటుంబాలు పశు సంపదపై ఆధారపడి జీవిస్తున్నాయో లేవో వాటిఆధారంగానే రాబోవు రోజుల్లో పాడి రైతులకు పథకాలు రూపొందించబడతాయని తెలిపారు. అనంతరం వైద్యశాలను సందర్శించి పలు రికార్డులను తనిఖీ చేసిపశు వైద్య అధికారికి, సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో మండల పశువైద్యాధికారి డాక్టర్ రాకేష్, జూనియర్‌వెటర్నరీఆఫీసర్‌సురేష్, సిబ్బంది శివ, రైతులు పాల్గొన్నారు

# గురుకులంను తనిఖీ చేసిన తహసీల్దార్

**ప్రజాపక్షం/ ఆసిఫాబాద్ :**జిల్లా కేంద్రంలోని సాంఘీక సంక్షేమ బాలుర గురుకుల పాఠశాల, కళాశాలను ఆసిఫాబాద్ మండల తహసీల్దార్ రోహిత్ దేశ్ పాండే ఆకస్మిక తనిఖీ చేశారు. శుక్రవారం తహసీల్దార్ కార్యాలయ సిబ్బందితో కలిసి గురుకులంలో భోజన సమయంలో తనిఖీ చేశారు. తనిఖీల్లో భాగంగా విద్యార్థుల మధ్యాహ్న భోజన పదార్థాలను వాటి నాణ్యతను పరిశీలించారు. విద్యార్థుల మెస్‌లోని ప్రొవీజన్లనూ వాటి తయారీ తేదీలనూ తనిఖీ చేసి సంతృప్తి వ్యక్తం చేశారు. విద్యార్థులు నివాసగృహాల సముదాయాన్ని, మరుగుదొడ్లు, బాత్రూముల శుభ్రతతో పాటు పరిసరాలను పరిశీలించారు. అనంతరం ప్రిన్సిపల్, అధ్యాపకులు విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ఈ గురుకుల తనిఖీలో ఆర్‌ఐ సాయి ప్రసాద్, ప్రిన్సిపల్ జూలూరి యాదగిరి, వైస్ ప్రిన్సిపల్ అబ్దుల్ రహీమ్, సిబ్బంది రాజన్న, మహేష్‌లు పాల్గొన్నారు.

## పట్టభద్రుల ఆత్మీయ సమ్మేళనం



**ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి:**కరీంనగర్ ఎస్ఆర్ ఆర్ కళాశాల మైదానంలో ఆదివారం నిర్వహి చనే పట్ట భద్రుల ఆత్మీయ సమ్మేళనా న్ని విజయవంతం చేయాలని పట్టభ ద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి, అల్ఫోర్స్ నరే oదర్ రెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం ఎస్ఆర్ఆర్ మైదానం సభ స్థలిలో భూమి పూజ చేసి ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సం దర్భంగా ఆయన మాట్లా డుతూ పట్టభద్రుల ఆత్మీయ సమ్మేళనానికిమేధావులు,ఉపాధ్యా యులు, ఎల్ఐసి ఉద్యోగులు, డాక్టర్లు వి విధ రంగాల ప్రము ఖులు, భారీ ఎత్తున హాజరు కావాలని పిలుపునిచ్చారు. ఆయన వెంట వి.రవీందర్‌రెడ్డి, ఎర్రంశెట్టి మునీందర్, మహిపాల్ రెడ్డి,యూత్‌లీడర్అశోక్‌రెడ్డి, నవీన్‌రెడ్డిలున్నారు.

## సమగ్ర ఇంటింటి సర్వే పూర్తి చేయాలి



**ప్రజాపక్షం/ రెబ్బెన:** ప్రభుత్వం చేపట్టినసామా జిక, ఆర్థిక,విద్య,ఉపాధి,రాజకీయ,కులగణన సర్వే ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించి త్వరి గతిన పూర్తి చేయాలని ఆసిఫాబాద్ అడిషనల్ కలెక్టర్ దీపక్ తివారి అన్నారు. శుక్రవారం స్థాని క మండల కేంద్రంలోని ఎంపిడిఒ కార్యాలయ ంలో సర్వే ప్రక్రియను పరిశీలించి అధికారుల ను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆ యన మాట్లాడుతూ సర్వే సిబ్బంది ప్రతి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యుల వివరాలను సేకరించాల ని నిర్ణీత నమూనాలో పొందుపరిచిన ప్రతీ అం శాన్ని తప్పనిసరిగా పూరించాలని సూచించారు . సర్వే చేపట్టే ముందు సంబంధిత ఇండ్ల యజ మానులకు ముందస్తు సమాచారం అందించి అ వసరమైన పత్రాలతో సిద్ధంగా ఉండే విధంగా చ ర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సర్వే సి బ్బ ంది వివరాల సేకరణలో ఎలాంటి పొరపాట్లు చేయకూడదని వివరాలను స్పష్టంగా నమోదు చేయాలని సూచించారు. ఆయన వెంట రెబ్బెన తహసీల్దార్ రాంమోహన్‌రావు, ఎంపిడిఒ శంక రమ్మలతో పాటు అధికారులు పాల్గొన్నారు.

## గుంతలో ఇరుక్కున్న వ్యాన్... తప్పిన పెను ప్రమాదం



**ప్రజాపక్షం/ముత్తారం :** ముత్తారం మండలం ఒడేడు గ్రామం ను ండి ధాన్యం లోడును తరలి స్తున్న డిసిఎం వ్యాన్ శుక్రవారం బిసి కా లనీ నుండి ప్రధాన రహదారికి వద్ద లోడు తో వస్తున్నడిసిఎం వ్యాన్ ప్రమాదకరంగాఉన్న గుంతలో డిసిఎం వ్యాను వెనుక టైర్లు గుంతలో పడటంతో వ్యాన్లోడ్‌తో ఒకసారిగా వన్ సైడ్ వంగిపోయింది. ప్రజలు నివాసం ఉండే స్థలంలో వ్యాను గుంతల పడి ఒకవైపు వంగిపోగా ఎవరికి ఎలాంటి ప్రమాదం జరగకపోగా, ఈ స ంఘటన గమనిం చిన అమాలి సంఘం నాయకులు గ్రామస్తులు హు టాహుటిన జెసి బిని రా పిచ్చి వన్ సైడ్ వంగిన డిసిఎం జెసిబి ని వ్యా న్ సపోర్టుగా పెట్టి వరి ధాన్యాన్ని అన్లోడ్ చేయడంతో చుట్టుపక్కల ఇండ్లకు ఎవరికి ఎలాంటి ప్రమాదం జరగకుండా చొరవ తీసుకున్నారు

## దొడ్డిదారిలో బ్యాక్‌లాగ్ ఉద్యోగాల భర్తీ చేసే ప్రయత్నం

### మహిపాల్ యాదవ్




**ప్రజాపక్షం/నిజామాబాద్‌ప్రతినిధి:**తెలంగాణ రా ష్ట్రంలో మళ్లీ బ్యాక్‌లాగ్ ఉద్యోగాలను భర్తీ చేసే ప్రయ త్నాలు జరుగుతున్నాయని తెలంగాణ నిరుద్యోగ రక్షణ జెఎసి వ్యవస్థాపక అధ్యక్షులు మహిపాల్ యాదవ్ అన్నారు. శుక్రవారం జిల్లా ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. రెండు నెలల కింద రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి ఈ సమా చారాన్ని తీసుకెళ్లగా అప్పుడు నామమాత్రంగా ఆపి వేసి అందరూ మరిచిపోయారని అనుకొని మళ్లీ త్వరలో నిరుద్యోగులకు అన్యాయం చేయడానికి బ్యాక్‌లాగ్ ఉద్యోగాలను అక్రమంగా అడ్డదారిలో భర్తీకి సన్నాహాలు జరుగుతున్నాయన్నారు. ఈ భర్తీని ఆపకపోతే నిరుద్యోగుల తరపున పోరాం చేయటానికి ఎంత దూరమైనా వెళుతానన్నారు. నిజామాబాద్ గడ్డలో కూడా దొడ్డి దారిన బ్యాక్‌లాగ్ అభ్యర్థులు ఉన్నట్లు మా దృష్టికి వచ్చిందని ఇప్పటికైనా విరమిం చుకోకపోతే మీ వివరాలు కూడా సేకరించి అక్ర మంగా బ్యాక్‌లాగ్ పోస్టుల్లో చేరుతున్న అభ్యర్థులపై కూడా చట్టపరంగా చర్యలు తీసుకుంటామని, నిజా మాబాద్‌తో పాటు మిగతా జిల్లాలో కూడా ఈ ప్రయ త్నంపై పోరాటానికి నేను సిద్ధంగా ఉన్నట్లు చెప్పారు. నిరుద్యోగులను మోసం చేసిన వారిపై చర్యలు తీసుకో వాలని నిరుద్యోగ యువత తరపున కోరుతున్నామన్నా రు. అలా ఒక్కరు కాదు ఐదుగురిని భర్తీ చేసి ఒక్కో పో స్టుకు 30 లక్షల వసూలు చేశారని, ఆ ఐదుగురిని జె న్కోలో 2018 ఎలాంటి నోటిఫికేషన్ లేకుండా ట్రేనీ స్టూడెంట్స్‌గా తీసుకుని వీరిని మొదట కాంట్రాక్ట్ ఒ ప్పందంపై తీసుకుని నెలకు 20 వేల వేతనం చెల్లించా రు. ఆతర్వాత వారిని పర్మినెంట్ పేరుతో వీరిసారాలు 30 లక్షల వరకు డిమాండ్ చేసి 2019 డిసెంబర్‌లో పదవ తేదిన జరిగిన జెన్కో 41వ పాలకమండలి సమా వేశంలో జెన్కోలో విలీనం చేసుకునే ప్రతిపాదన లేవనె త్తి దానికి ఆమోదం లభించేలా చేశారని, దాంతో 20 20 మార్చిలో జూనియర్ అకౌంట్స్ ఆఫీసర్స్ (జెఎఓ) గా వీరిని నియమిస్తూ ఉత్తర్వులు వెలబడ్డాయని 20 22 మార్చి కల్లా వీరి రెండేళ్ల ప్రొబెషనరీ పీరియడ్ పూ ర్తి కావటంతో ఆ కొలువులు పర్మినెంట్ అయ్యాయన్నా రు. నోటిఫికేషన్ ఇచ్చి పరీక్షలు నిర్వహిస్తే కనీస అర్హత లేని వారికి శాశ్వత ఉద్యోగాలు దక్కడం జె న్కోలో చ ర్చనీయాంశంగా మారిందని, గత నోటిఫికేషన్‌లో జరి గిన పరీక్షల్లో వీరంతా అనర్హులైనట్లు సమాచారం కా గా వరుస ఆరోపణల నేపథ్యంలో జెన్కో డైరెక్టర్ హెచ్ ఆర్ తమ ఉద్యోగానికి రాజీనామా చేశారు. ఇ ప్పటికై నా ప్రభుత్వం దొడ్డిదారిన జరిగే బ్యాక్‌లాగ్ ని యామ కాలను అడ్డుకోవాలని నిరుద్యోగ యువతకు న్యాయం చేయాలంటే ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవాలని, జిల్లాలో వివిధ శాఖలలో దొడ్డి దారిన జరిగే ని యామ కాలను అడ్డుకోవాలన్నారు. సమావేశంలో జి ల్లా ఎం ఆర్‌పిఎస్ అధ్యక్షులు ప్రమోద్, మహేష్ పాల్గొన్నారు.

## రైతుల ఖాతాల్లో బోనస్ డబ్బులు జమ




**ప్రజాపక్షం/ముత్తారం :** ముత్తారం మండల వ్యా ప్తంగా ఉన్న సన్న రకం వర్గాన్ని పండించిన రైతులకు ఇప్పటివరకు 209 మంది రైతు ల ఖాతాల్లో 6152400 రూపాయలు జమ కావడం జరిగిందని మ ండల వ్యవసాయ అధికారి అనూష తెలిపారు. ఈ సందర్భంగా ఏవో అనూష మాట్లాడుతూ ముత్తారం మండల వ్యాప్తంగా ఉన్న రైతులు సన్న రకం వరి ధాన్యాన్ని పండించిన ప్రతి ప్రభుత్వం ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తున్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో దాన్యాన్ని అమ్ముకుని ప్రభుత్వం కల్పిస్తున్న బోనసును పొందాలన్నారు. మండల వ్యవసాయ అధికారి అనూష వెంట రైతుకు మండల విస్త రణ అధికారుల తోపాటు రైతులు ఉన్నారు.

## ఘనంగా దీక్షా దివస్ కార్యక్రమం

### మాజీ ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్‌రావు,...



**ప్రజాపక్షం/మంచిర్యాల టౌన్ :** తెలంగాణ వచ్చుడో కేసిఆర్ సచ్చుడో అని నినాదంతో కల్వకుంట్ల చంద్రశేఖర్ ప్రాణాలను పణంగా పెడితేనే తెలంగాణ సాధ్యం అయ్యిందని మంచిర్యాల మాజీ ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్ రావు స్పష్టం చేశారు. కేసిఆర్ దీక్షకు ముందు దీక్ష తర్వాత అన్నట్లు ఉద్యమాధ్యాయంలో పూర్వోత్తరాలను వేరుచేసి చర్చించేలా మంచి ర్యాల జిల్లా కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో దీక్షా దివస్ కార్యక్రమంను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఇంచార్జి తుల ఉమ, జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షుడు బాల్క సుమన్, మంచి ర్యాల , బెల్లంపల్లి మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్న య్యలతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మంచిర్యాల మున్సిపా లిటి ఏసిసి వరకు డివైడర్‌కు తోరణాలతో అలంకరించడం, చౌరస్తాలో జెండాలతో అలంకరించామని తెలిపారు. అయితే రాజ కీయ కుట్రతో దురుద్దేశ్యంతోనే వీటిని తొలిగిం చారని ఆరోపించారు. అయినా మంచిర్యాల, నస్పూర్ మున్సిపల్ కార్మికులు రాత్రి, ఉదయం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు బిఆర్ఎస్ పార్టీకి చెందిన తోరణాలు, జెండా లను తీసివేశారని ఆరోపించారు. కానీ నెలల నుండి కాంగ్రెస్ తోరణాలు జెండాలు ఉన్నా ఎలాంటి చర్యలు చేపట్టని సిబ్బంది బిఆర్ఎస్ పార్టీ జెండాలు మాత్రం తొలిగించడం సరికా దన్నారు. ఈ విషయంలో తాము జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కోరారు.

## రైతు పండుగ మహా సభ

### పిఎసిఎస్ చైర్మెన్

**ప్రజాపక్షం / జగిత్యాల రూరల్ :** తెలంగాణలో కాంగ్రెస్ ప్ర భుత్వం మహబూబ్ నగర్ లో ఏ ర్పాటు చేస్తున్న రైతు పండుగ మ హా సభకు జగిత్యాల నుంచి రైతు లు అధిక సంఖ్యలో పాల్గొని రైతు పండుగ మహా సభను విజయవంతం చేయాలని జగిత్యాల సహకార సంఘం అధ్యక్షులు పత్తిరెడ్డి మహిపాల్ రెడ్డి, కాంగ్రెస్ కార్యకర్తలతో కలిసి సంఘ కార్యాలయంలో సంబంధిత ప్లెక్సీని ఆవిష్కరిం చారు. సన్న రకాల వరి ధాన్యా నికి 500 రూపాయల బో నస్ ఇవ్వడంతో రైతులకు ఏకకా లంలో 2 లక్షల రూపాయలు రు ణమాఫీ చేసిన ఘనత తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దక్కుతుంది అని అన్నారు.ఈ కార్యక్రమంలో జగిత్యాల సహ కార సంఘం సభ్యులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, తదిత రులు పాల్గొన్నారు.



## ప్రభుత్వం పాఠశాలల సందర్శన

**ప్రజాపక్షం/సుల్తానాబాద్;** సుల్తానాబాద్ పట్టణంలో ఉన్న ప్రభుత్వ బాలికల పాఠశాలను సుల్తానాబాద్ తహసిల్దార్ మధుసూదన్ రెడ్డి మండల విద్యాధికారి రాజయ్య తో కలిసి సందర్శించారు. కార్యక్ర మంలో భాగంగా ప్రభుత్వ బాలికల హై స్కూల్ ను సందర్శించి అందులో నిర్వహిస్తున్న మిడ్ డే మీల్స్ వంటకాలను పరిశీలించారు. వంటలు ఉపయోగించి నిత్యవసర సరుకులు పరిశీలించి నిర్వాహకు లకు పలు సూచనలు సలహాలు చేశారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనము వండి పెట్టాలని వారానికి రెండుసార్లు కోడిగుడ్లు పెట్టా లని మిడ్ డే మీల్స్ నిర్వాహకులకు సూచించారు.అనంతరం విద్యా ర్థులతో కలిసి భోజనంచేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెడ్మా స్టర్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## అసత్య ప్రచారం మానుకోండి...



**ప్రజాపక్షం /నందిపేట్:**రాష్ట్రాన్ని ఇచ్చిన హామీలు నెరవేరుస్తూ అభి వృద్ధి పథంలోకి తీసుకెళుతున్న రాష్ట్ర ముఖ్యమంత్రి పై ప్రత్యర్థులు అసత్య ప్రచారం మానుకోవాలని మండల కాంగ్రెస్ అధ్యక్షులు మంద మహిపాల్, సీనియర్ నాయకులు అశోక్‌గౌడ్ డిమాండ్ చేశారు. శుక్రవారం మండల పార్టీ కార్యాలయంలో విలేకరుల సమా వేశం ఏర్పాటు చేశారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తాను ఇచ్చిన హామీలు ఒక్కొక్కటి నెరవేరుస్తున్నారని, దీన్ని చూసి ఓర్వలేకే వేరే పార్టీలు నిరాధారమైన ఆరోపణలు చేయడం సిగ్గుచేటని వారు విమ ర్శించారు. బిఆర్ఎస్ నాయకులు, మాజీ ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి తెలం గాణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహేశ్ కుమార్ గౌడ్‌ను కూడా విమర్శించడం తగదని, మానుకోవాలని ఘాటుగా విమర్శించారు. కాంగ్రెస్ నాయకులకు క్షమాపణలు చెప్పాలని వారు కోరారు. సమా వేశంలో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## కెజిబివి పాఠశాల భోజన వసతి పరిశీలన

**ప్రజాపక్షం/జగిత్యాలరూరల్:** జగిత్యాల దరూర్ క్యాం పులో గల కస్తూరిబా పాఠశాలను తనిఖీ చేసి, భోజన వస తి, నాణ్యత ప్రమాణాలను పరిశీలించిన అనంతరం అ లాగే బియ్యం, పప్పులు,ఇతర వంట సామగ్రిని, వాటి ము ద్రణ తేదీ, త్రాగునీరు, పరిశుభ్రత, రికార్డుల నమోదు తది తర అంశాలను రూరల్ మండల ఐకేపీ ఎపియం వి.గంగా ధర్ పరిశీలించి, విద్యార్థులతో కలిసి భోజనం చేయడం జ రిగిందని, జగిత్యాల జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు హాస్టళ్ల ను సందర్శించి భోజన సదుపాయాలు, నాణ్యత ప్రమాణా లు, రికార్డులను పరిశీలించడం జరిగుతుందని ఎపియం వి.గంగాధర్ తెలిపారు. వారి వెంట పాఠశాల ఎస్.ఓ. కవిత, అకౌంటెంట్ వనిత తదితరులు ఉన్నారు.

## రైతుల అభ్యున్నతికి నిరంతర కృషి

**ప్రజాపక్షం/సుల్తానాబాద్:**రైతులఅభ్యున్నతి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని సు ల్తానాబాద్ మండలం చిన్న కల్వల ప్రాథమిక వ్యవ సాయ సహకార సంఘం అధ్యక్షుడు మోహన్ రావు అన్నారు. శుక్రవారం సంఘం కార్యాలయం ఆవర ణలోరైతు పండగ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మోహన్ రావు మాట్లాడుతూ సం ఘం లో ప్రభుత్వ రుణ మాఫీ 75% పూర్తి చేయబడి నది , తిరిగి రుణాలు అందజేయడం జరిగినది అని అన్నారు.సంఘంపరిధిలోనితొమ్మిదిగ్రామాల లోధా న్యం కొనుగోలు కేంద్రాలను ఎమ్మెల్యే విజయ రమ ణారావుచే ప్రారంభోత్సవం చేసికొని ఇప్పటివరకు 705 మంది రైతుల వద్ద 42,353 క్వి ంటాళ్ల ధాన్యం కొనుగోలు చేసి రైతులకువారి ఖా తాల్లో న గదు జమ చేయడం జరిగిందని తెలిపారు. ఈ సంవ త్సరం ప్రభుత్వ వారి ప్రవేశం పె ట్టిన క్వి ంటాలుకు 500 రూపాల చొప్పున బోనస్ కూడా ఇ వ్వడం జరి గిందన్నారు. సంఘం పక్షాన రై తుల ప క్షాన, కార్య వర్గ సభ్యుల, తరపున రైతు ప oడుగ ది నోత్సవం జరుపుకొని ముఖ్యమంత్రి రే వంత్ రెడ్డికి శాసనస భ్యులు విజయ రమణారావు కు,జిల్లా అధికారులకు రైతులకుశుభాకాంక్షలుతెలియజేశారు.ఈ కార్యక్ర మంలోసంఘంకార్యనిర్వహణఅధికారి రమే ష్‌తో పాటు,పలువురు రైతులు ఉద్యోగులు పాల్గొన్నారు.

# ప్రతి గ్రామాన్ని అభివృద్ధిలో ముందుంచుతా..

✻ నియోజకవర్గ ఇంచార్జీ నర్సింగరావు



**ప్రజాపక్షం / మల్లాపూర్:** 11ఏళ్ల కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో మండల వ్యాప్తంగా సుమారు 12 కోట్ల రూపాయల వరకు నిధులను మంజూరు చేయించి ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టామని కోరుట్ల పార్టీ నియోజకవర్గ ఇంచార్జీ జువ్వాడి నర్సింగరావు అన్నారు. ఈ మేరకు శుక్రవారం మండలంలో పలు గ్రామాల్లో పర్యటించి అభివృద్ధి కార్యక్రమాల పనులను ప్రారంభించారు. మండల కేంద్రంలోని ఏఎంసి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో జువ్వాడి మాట్లాడుతూ జిల్లా ఇంచార్జీ మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు మండలంలోని పలు గ్రామాలలో తిరిగి వదరల్లో చెడిపోయిన చెరువులు, కుంటలను, ధ్వంసమైన బ్రిడ్జిలను మాటు కాలువలను పరిశీలించి వాటి మరమ్మత్తులు కావాల్సిన రెండు కోట్ల రూపాయల వరకు అంచనా వేసి పంపించడం జరిగిందన్నారు. వేంపల్లి పెద్ద వాగు మాటు కాలువకు మరమ్మత్తులు చేపట్టడంతో 3000 ఏకరాల్లో సాగునీరుతో పాటు తాగునీరుకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఉపయోగపడుతుందన్నారు. గొర్రెపల్లి పెద్ద చెరువు కట్ట తూము నిర్మాణం కోసం 77లక్షల రూపాయలతో అంచనా వ్యయంతో ప్రతిపాదనలు రుపొందించినట్లు, మరమ్మత్తులతో సుమారు 300 ఎకరాల్లో పంట సాగు లబ్ది చేకూరుతుందన్నారు. ప్రభుత్వ పాఠశాలలో ఒక కోటి 80లక్షల రూపాయలతో మౌళిక వసతులు కల్పించామని, ఈడిఎస్ ద్వారా మొదటి విడతతలో ఒక కోటి 85లక్షలు, రెండో విడత రెండు కోట్ల 51లక్షల రూపాయలు, మూడో విడతలో 50లక్షల రూపాయలతో అన్ని గ్రామాల్లో సిసి రోడ్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టి పూర్తి చేశామన్నారు. 11 నెల కాలంలోనే సుమారు 15 కోట్ల రూపాయల నిధులతో గ్రామాల్లో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని, ప్రతి గ్రామాన్ని అభివృద్ధిలో ముందుంచుతామని అన్నారు. ఇచ్చిన హామీకి కట్టుబడి సన్న రకం ధాన్యానికి 500 రూ.లు బోనస్ ప్రభుత్వం రైతుల ఖాతాల్లో జమ చేసిందని, రైతులకు తూచా తప్పకుండా కొద్ది రోజుల్లోనే రెండు లక్షల రుణ మాఫీని, రైతు భరోసా కింద రైతు బంధును పూర్తిగా అందించి హామీని నిలబెట్టుకుంటుందన్నారు. కొద్ది రోజుల్లోనే అర్హులైన లబ్దిదారులకు ఇందిరమ్మ ఇళ్లు పెన్షన్ కార్యక్రమాన్ని ప్రభుత్వం ప్రారంభిస్తుందని తెలిపారు. అంతకుముందు గుండంపల్లి గ్రామంలో 12లక్షల రూ.లతో నూతన అంగన్వాడీ భవన నిర్మాణానికి మార్కెట్ కమిటీ చైర్మన్ అంతడుపుల పుష్పలత నర్సయ్య, స్థానిక ప్రజా ప్రతినిధులతో కలిసి భూమి పూజ చేసి పనులను ప్రారంభించారు. అనారోగ్య బారిన పడిన ఆరుగురు వ్యక్తుల కుటుంబాలను స్వయంగా ఇంటికి వెళ్లి పరామర్శించారు. సాతారం గ్రామానికి చెందిన వ్యక్తి గల్ఫ్‌లో మరణించగా ఐలు లక్షల రూ.ల ప్రొసిడింగ్ పత్రాన్ని బాధిత కుటుంబసభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి చైర్మన్ అంతడుపుల పుష్పలత నర్సయ్య, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు ఎల్లాల జలపతి రెడ్డి, కిసాన్ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి గాజుల రాజిరెడ్డి, నాయకులు బద్ధం శేఖర్ రెడ్డి, రోడ్ల రాజరెడ్డి, అల్లూరి మహేష్ రెడ్డి, భూమారెడ్డి, మండల ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆలయంలో పూజలు నిర్వహించిన అడిషనల్ డిఆర్‌డిఒ



**ప్రజాపక్షం/సారంగాపూర్ :** జగిత్యాల జిల్లా సారంగాపూర్ మండలం పెంబట్లకోనాపూర్ గ్రామంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ దుబ్బ రాజేశ్వర స్వామి దేవస్థానంలో అడిషనల్ డిఆర్‌డివో మదన్‌మోహన్ శుక్రవారం ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం వేద పండితులు స్వామివారి తీర్థ ప్రసాదాలు అందజేసి శాలువాతో సత్కరించారు. అనంతరం కోనాపూర్ గ్రామ శివారులోని 11 ఆర్ కెనాల్‌ను పరిశీలించి, మండలంలోని కెనాల్ వర్క్‌లను గుర్తించి వాటిని అనుమతి తీసుకుని పనులను ప్రారంభించాలని ఉపాధి హామీ సిబ్బందికి సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో డిఏవిఓ దేవేందర్ రెడ్డి, మాజీ ఎంపిపి కోల జమున శ్రీనివాస్, ఎపివో శ్రీలత, పంచాయతీ కార్యదర్శి తిరుపతి, సివోలు కోటి రెడ్డి, రవీందర్, పిఏలు, ఎఫ్ఏలు తదతరులు ఉన్నారు.

## అంగన్‌వాడీ కేంద్రంలో సభ



**ప్రజాపక్షం/చొప్పదండి:** చొప్పదండి మున్సిపల్ పరిధిలోని తొమ్మిదవ అంగన్‌వాడీ కేంద్రంలో శుక్రవారం సభ నిర్వహించారు. పోషకాహార ప్రాముఖ్యత , పోషకాహార లో పంతో ఉన్న పిల్లల రక్తహీనత, ప్రభుత్వ ఆసుపత్రి ప్రసవాలు, నార్మల్ డెలివరీ, ఆరోగ్య మహిళా ప్రోగ్రాం గురించి అవగాహన కల్పించారు. కౌ న్సిలర్ పెరమాండ్ల మానస గంగయ్యలతో పిల్లలకు ఏకరూప దుస్తులను పంపిణీ చేశారు. కౌన్సిలర్ మానస మాట్లాడుతూ అంగన్‌వాడీ సేవలను వినియోగించుకోవాలని సూచించారు. మూడు సంవత్సరా ల్లో పిల్లలను తప్పకుండా అంగన్‌వాడీకి పంపించాలని కోరారు. ఈ కా ర్యక్రమంలో సూపర్‌వైజర్ రమాదేవి , డాక్టర్ సమత, సిహెచ్‌వో వె ంకట స్వామి, అంగన్‌వాడీ టీచర్ కోమల, మల్లేశ్వరి, ఏఎన్ఎం విజ య, మున్సిపల్ వార్డు ఆఫీసర్ మధుసూదన్, అంజమ్మ, లావణ్య, ఉమ, ఆశ కార్యకర్తలు, తల్లులున్నారు.

## మారని అధికారుల తీరు

**ప్రజాపక్షం/నిర్మల్ ప్రతినిధి:** జిల్లా కేంద్రంలోని సమీకృత కలెక్టరేట్‌లోని ల్యాండ్ అండ్ సర్వే కార్యాలయంలో శుక్రవారం ఎసిబి అధికారులు దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో జూనియర్ అసిస్టెంట్ జగదీష్, అటెండర్ ప్రశాంత్‌లు పట్టుబడ్డారు. వివరాలిలా ఉన్నాయి. నిర్మల్ పట్టణంలోని బుధవార్‌పేటకు చెందిన సల్ల హరీష్ తమ భూమికి సంబంధించి సేత్వార్ కోసం కార్యాలయానికి వచ్చాడు. ఐతే సేత్వార్ ఇచ్చేందుకు జూనియర్ అసిస్టెంట్ జగదీష్ రూ. 10 వేలు డిమాండ్ చేశారు. దీంతో బాధితుడు ఎసిబి అధికారులను ఆశ్రయించారు. ఈ క్రమంలో రూ.10 వేలు జగదీష్ అటెండర్‌గా ప్రశాంత్‌లు తీసుకుంటుండగా పట్టుబడ్డారు. ఇదిలా ఉంటే ఇటీవలే నిర్మల్ మున్సిపాలిటీలో పని చేస్తున్న షాకీర్‌ఖాన్ అదే కార్యాలయంలోని ఉద్యోగి వద్ద నుండి రూ.15 వేలు లంచం తీసుకుంటుండగా ఏసిబి దాడుల్లో పట్టుబడ్డాడు. గతంలో మున్సిపల్‌లో మేనేజర్‌గా పని చేస్తున్న గంగాధర్ కూడా ఎసిబి దాడుల్లో పట్టుబడ్డారు. కాగా అంతకుముందు కార్మికశాఖ అధికారిగా పని చేస్తున్న సాయిబాబా తన కుమారుడితో సహా ఎసిబి దాడుల్లో దొరికారు. అ ం తకు ముందు రిజిస్ట్రేషన్ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్, తాత్కలిక ఉద్యోగి ప ట్టుబడ్డారు. ఇన్ని ఘటనలు జరుగుతు న్నా లంచావతారుల తీరు మారడం లేదు. సా క్షాత్తు కలెక్టర్ కార్యాలయంలోనే ఉన్న ఈ ఉద్యోగి లంచం డిమాండ చేయడం ఎసిబి కి పట్టుబడటంచర్చనీయాంశంగామా రింది.

## రాజశేఖర్‌కు నివాళులు అర్పించిన ఆసుపత్రి సిబ్బంది



**ప్రజాపక్షం / బాన్సువాడ :** బాన్సువాడ పట్టణంలోని ఏరియా ఆసుపత్రిలో ఫార్మాసిస్టుగా విధులు నిర్వహిస్తున్న రాజశేఖర్ దేశాయ్ ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంతో ఆయన మృతికి నివాళిగా శుక్రవారం ఆసుపత్రి సూపరింటెండెంట్ విజయలక్ష్మి ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విధి నిర్వహణలో రాజశేఖర్ దేశానికి చేసినసేవలు ఎనలేనివన్నారు. కార్యక్రమంలో ఆర్ఎంవో సుజాత, వైద్యులు విజయ భాస్కర్, సిబ్బంది,హరిప్రసాద్, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

## మహిళలకు ఉచితంగా కుట్టు మిషన్ల పంపిణీ

**ప్రజాపక్షం/చొప్పదండి:** చొప్పదండి ప్రాథమిక సహకార సంఘంలో క్రిబ్‌కో ఎరువుల కంపెనీ వారు మూడు కుట్టు మిషన్‌లు ఉచితంగా పంపిణీ చేశారు. సొసైటీ అధ్యక్షుడు వెల్మ మల్లారెడ్డి, క్రిబ్‌కో జిల్లా మేనేజర్ ప్రేమ్ తేజ్ నాయుడు శుక్రవారం నిరుపేదలైన ముగ్గురు మహిళలకు కుట్టు మిషన్లు అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షులు ముద్దం మహేష్ గౌడ్, డైరెక్టర్లు గుర్ర ఆనందరెడ్డి, కళ్లెం లక్ష్మారెడ్డి, కార్యదర్శి కళ్లెం తిరుపతిరెడ్డి పాల్గొన్నారు.

## ఎస్‌సి వర్గీకరణలో జాప్యం చేస్తే సర్కారుపై యుద్ధమే

ఎంఆర్‌పిఎస్ జిల్లా అధ్యక్షుడు

బెజ్జంకి అనిల్ మాదిగ



**ప్రజాపక్షం/చొప్పదండి:** ఎస్‌సి వర్గీకరణ అంశంలో జాప్యం చేస్తే రాష్ట్ర ప్రభుత్వంపై యుద్ధం తప్పదనిఎంఆర్‌పిఎస్ జిల్లా అధ్యక్షుడు బెజ్జంకి అనిల్ మాదిగ పేర్కొన్నారు. శుక్రవారం చొప్పదండి మండలంలోని ఆర్నకొండ గ్రామంలో మండల ఇంచార్జి తడగొండ శంకర్, మండల అద్యక్షుడు సీపెల్లి నరేష్ మాదిగ ఆద్వర్యంలో అనుబంధ సంఘాల సమావేశం నిర్వహించారు. ఈ సంధర్బంగా ఎంఆర్‌పి ఎస్ జిల్లా అధ్యక్షుడు బెజ్జంకి అనిల్ మాదిగ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మాలల ఒత్తిడికి తలొగ్గి ఎస్‌సి వర్గీకరణను అమలులోకి తీసుకురావడంలో జాప్యం చేస్తున్నారని పేర్కొన్నారు. కొంత మంది మాల ఎమ్మెల్యేలు కాంగ్రెస్ విధానాన్ని, రేవంత్ రెడ్డి ఇచ్చిన ప్రకటనను చేవెళ్ల డిక్లరేషన్‌ను ధిక్కరించి మాట్లాడుతున్న వారిని కాంగ్రెస్ నుంచి ఎందుకు సస్పెండ్ చేయడం లేదని ప్రశ్నించారు. ఎస్‌సి వర్గీకరణకు వ్యతిరేకంగా ఎమ్మెల్యేలు వివేక్ వెంకటస్వామి, కెఆర్ నాగరాజులు పెడుతున్న సభల వెనుక ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రోత్బలం ఉందని వారు విమర్శించారు. మాలల మాట విని ఎస్‌సి వర్గీకరణ లేకుండానే టీచర్ ఉద్యోగాలు భర్తీ చేసి రేవంత్‌రెడ్డి మాదిగ జాతికి ద్రోహం చేశాడని అన్నారు. అసెంబ్లీలో ఇచ్చిన మాటకే మాదిగ ప్రజలలో విశ్వాసం కోల్పోయాడన్నారు. ఎస్‌సి వర్గీకరణ అమలు కోసం మరో పోరాటానికి మాదిగ ప్రజలు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. అంతకు ముందు నూతన మండల కమిటీల నిర్మాణంలో భాగంగా ఎంఎస్‌పి మండల అధ్యక్షుడిగా వెదురుగట్ట గ్రామానికి చెందిన చిలుక దేవేందర్ మాదిగని నియమించారు. ఈ కార్యక్రమంలో మండలఇంచార్జిశంకరయ్య, ఎంఎస్‌పి జిల్లా ప్రధాన కార్యదర్శిచిలుమురాజయ్య, వేముర్ల మహేష్ తదితరులున్నారు.

## పభుత్వ ఆసుపత్రిలో 12 మందికి వేసక్టమి ఆపరేషన్లు

**ప్రజాపక్షం/మంచిర్యాల టౌన్:** మంచిర్యాల జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో శుక్రవారం 12 మందికి వేసక్టమి కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు నిర్వహించారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ హరీష్ రాజ్ మాట్లాడుతూ, జిల్లా కుటుంబనియంత్రణకు మగవారు ముందుండాలని పిలుపునిచ్చారు. ఈ వేసక్టమి ఆపరేషన్ చాలా చిన్న శస్త్రచికిత్స అని ఐదు నిమిషాలలో ఆపరేషన్ చేసుకుని తిరిగి ఇంటికి వెళ్ళవచ్చని పేర్కొన్నారు. ఎలాంటి భయాందోళనలకు గురికావాల్సిన అవసరం లేదని భరోసా ఇచ్చారు. మన జిల్లాలో తాత్కాలిక పద్ధతులతో పాటు శాశ్వత పద్ధతిలో భాగంగా మగవారికి వేసక్టమి ఆపరేషన్లు చేయించుకున్నారని తెలిపారు. స్త్రీలకు ట్యూబెక్టమి చేయడానికి ప్రణాళికలు కూడా సిద్ధం చేశామని తెలిపారు. జిల్లాలో పురుషులు కుటుంబ నియంత్రణ ఉద్యమంలో భాగంగా ముందుకు వచ్చి అర్హులైన వారు ఎలాంటి ఇబ్బంది లేని వేసక్టమి ఆపరేషన్లకు ఆసక్తి కనబర్చాలని పిలుపునిచ్చారు. ఈ శిబిరంలో ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ కృపాబాయి, డాక్టర్ రవీంద్రప్రసాద్, పిపి యూనిట్ సిబ్బంది, ఆరోగ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

## విద్యాభివృద్ధి సామాగ్రి అందజేత

**ప్రజాపక్షం/ పెంచికల్‌పేట్ :** నూతనంగా ఉపాధ్యాయ పదవి నియామకం పొంది మండలంలోని ఎంపిపిఎస్ చేడ్వాయి పాఠశాలలో బాధ్యతలు స్వీకరించిన సందర్భం గా శుక్రవారం ఉపాధ్యాయురాలు అశ్విని పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు కావాల్సి న విద్యాభివృద్ధి సామాగ్రి అందజేశారు. ఈ సందర్బంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులకు విద్యాభివృద్ధిని తీర్చిదిద్దేందుకు తన వంతు కృషి సహాయసక్తులు ఎళ్లవేళలా ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు అశోక్ చందర్, పాల్గొన్నారు.

## పశుగ్రాసం కొరత తీరేనా...



**ప్రజాపక్షం/నందిపేట్ :** ఈ ఖరీఫ్‌లో పంటలు బాగా ఉన్నాయని రైతులు అనుకొంటే చివరికి అకాల వర్షాల వల్ల పంటలు దెబ్బతిని పశుగ్రాసం కొరత ఏర్పడింది. నందిపేట్ మండలంలోనే కాకుండా ఇతర మండలాల్లో కూడా ఇదే సమస్య ఉంది. ఎడతెరిపి లేకుండా వర్షాలు పడడంతో పంట భూములు తడిగా ఉండిఆరిపోలేదు. దీనితో రైతులు టైర్ల కోత మిషన్ కాకుండా చైన్ కోత మిషన్ పెట్టి వరి కోత కోశారు. అందుకే పశుగ్రాసం కొరకు చూడకుండా చాలా మంది రైతులు ధాన్యం కోసం కోతలు కోసుకున్నారు. వర్షాలు పడకుంటే పశుగ్రాసం కొరత ఉండేది కాదు. ప్రస్తుతం పశువులకు గడ్డికోసం వేరే ప్రాంతాల నుండి ఎక్కువ ధర చెల్లించి కొని తెచ్చుకున్నామని రైతులు ఆవేదనతో చెప్పారు. అందుకే పశుగ్రాసం ఎంతో అవసరం. గత నాలుగు, ఐదు సంవత్సరాల నుండి కొరత లేదని ఇప్పుడే ఇలాంటి పరిస్థితి ఎదురైందని రైతులు అంటున్నారు.

## కౌన్సిల్ సాధారణ సమావేశం

**ప్రజాపక్షం/ రామకృష్ణాపూర్ :** క్యాతనపల్లి మున్సిపాలిటి కార్యాలయం నందు చైర్‌పర్సన్ జంగం కళ అధ్యక్షతన శుక్రవారం కౌన్సిల్ సాధారణ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో 25 అంశాలతో కూడిన ఎజెండాను జూనియర్ అసిస్టెంట్ ప్రదీప్ కౌన్సిల్ సభ్యులకు చదివి వినిపించగా అంశాలను కౌన్సిల్ సభ్యులంరదూ ఏకగ్రీవంగా ఆమోదించారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమీషనర్ రాజు, మున్సిపల్ వైస్ చైర్మన్, కోఆప్షన్ సభ్యులు, మేనేజర్ స్వామి, రెవెన్యూ అధికారి సతీష్, ఎఇ అచ్యుత్, రాజ్‌కుమార్ పాల్గొన్నారు.

# బైక్ అదుపు తప్పి వ్యక్తి మృతి



**ప్రజాపక్షం / ఇబ్రహీంపట్నం :** జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ పరిధిలోని మేడిపల్లి క్రాసింగ్ వద్ద శుక్రవారం అదుపు తప్పి ఓ వ్యక్తి మృతి చెందినట్లు ఎస్ఐ అనిల్ కుమార్ తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల మేరకు మెట్‌పల్లి పట్టణానికి చెందిన ఆరె రమేష్(39) కుటుంబంతో కలిసి మేడిపల్లి గ్రామంలో సీత కుమ్మరి వృత్తి పని చేసుకుంటూ నివాసం ఉంటున్నాడు. మృతుడు ఆరె రమేష్ తన ద్విచక్ర వాహనంపై పని నిమిత్తం మెట్‌పల్లికి బయలుదేరాడు. ఈ క్రమంలో బైక్‌పై అతివేగంతో ఆజాగ్రత్తంగా నడుపుతూ మేడిపల్లి క్రాసింగ్ వద్ద బైక్ అదుపు తప్పి బండరాళ్లపై పడడంతో తలకు తీవ్రగాయాలు అయ్యాయి. దీంతో తీవ్రగాయాలైన రమేష్‌ను కుటుంబ సభ్యులు మెట్‌పల్లిలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా, చికిత్స పొందుతూ మరణించినట్లు ఎస్సై అనిల్ కుమార్ పేర్కొన్నారు. మృతుని భార్య జమున పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పేర్కొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

**ప్రజాపక్షం/నిజాంసాగర్‌:** రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతిచెందిన ఘటన మహ్మద్‌నగర్ మండలంలోని కోనాతాండాలో శుక్రవారం చోటు చేసుకుంది. మండలంలోని గాలీపూర్ గ్రామానికి చెందిన పిట్ల సాయిబాబా(30) గురువారం రాత్రి తన ద్విచక్ర వాహనంపై కొత్తాబాది గ్రామానికి వెళ్తుండగా ప్రమాదం జరిగి సాయిబాబా మృతిచెందినట్లు పేర్కొన్నారు. సాయిబాబా మృతికి కారణం ఏదైనా వాహనం ఢీకొట్టిందా లేక వాహనం అదుపుతప్పి ప్రమాదానికి గురైందా తెలియాల్సి ఉంది.

# అవును బిఆర్ఎస్ జెండాలు తీయించాం...

**ప్రజాపక్షం/మంచిర్యాల:** మంచిర్యాలమునిసిపాలిటి పరిధిలోని ఐబి చౌరస్తాలో బిఆర్ఎస్ దీక్షా దివస్ సందర్భంగా బిఆర్ఎస్ జెండాలు ఏర్పాటు చేస్తే వాటిని తీయించి కాంగ్రెస్ జెండాలు ఏర్పాటు చేశారని ఆరోపణలు వస్తున్న నేపథ్యంలో ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేంసాగర్‌రావు స్పందించి అవుతు బిఆర్ఎస్ జెండాలు తీయించామని స్పష్టం చేశారు. ఈ విషయంలో ఆయన శుక్రవారం స్పందిస్తు.. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది అవుతున్న సందర్భంగా అధికారికంగా సంబరాలు జరుపుకుంటున్న తరుణంలో బిఆర్ఎస్ పార్టీ జెండాలు ఏర్పాటు చేయడం సహేతుకం కాదని ఎమ్మెల్యే అన్నారు. మంచిర్యాల, నస్పూర్ పురపాలక సంఘాల పరిధిలోని డివైడర్లు, కూడళ్ళ వద్ద , రోడ్డు పక్కల జెండా తోరణాలు, జెండాలను ఉద్దేశ్యపూర్వకంగా ఏర్పాటు చేశారని ఆరోపించారు. పది రోజుల పాటు విజయోత్సవ సంబరాలు జరుపుకుంటున్నామని అందుకు ఏర్పాట్లు చేసుకున్నామని అన్నారు. పోలీసు, మున్సిపల్ అధికారుల అనుమతి లేకుండా జెండాలు ఏర్పాటు చేయడంతో అధికారులు వాటిని తొలగించారని చెప్పారు.

# తెరచాటు రాజకీయాలకు పెట్టిన పేరు బిజెపి, బిఆర్ఎస్



**ప్రజాపక్షం/మెట్‌పల్లి :** తెలంగాణ రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వంపై అసత్యపు ఆరోపణలు చేస్తున్న, బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు అన్న,తమ్ముళ్లు తెరచాటు రాజకీయాలు విమర్శలు చేయడంలో వారికి పెట్టింది పేరని మెట్ పల్లి కాంగ్రెస్ పార్టీ పట్టణ, మండల అధ్యక్షులు జెట్టి లింగం, తిప్పిరెడ్డి అంజిరెడ్డి అన్నారు, పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శక్రవారం విలేకరల సమావేశంలో వారు మాట్లాడుతూ. గత పది సంవత్సరాలు అధికారం చేసి ప్రజలు ఆ పార్టీని తిరస్కరించి ప్రత్యేక రాష్ట్ర కలను సహకారం చేసి కాంగ్రెస్ పార్టీకి కట్టబెట్టారు, ఈ విషయాన్ని అధికారంలో ఉన్న బీజేపీ నాయకులు రాష్ట్ర అభివృద్ధిని పక్కన పెట్టి మత రాజకీయాలను చేయడం మాత్రమే పనిగా పెట్టుకున్నదని విమర్మించారు. కేంద్ర ప్రభుత్వం కులాలను,మతాలను విడగొట్టే ప్రయత్నం చేస్తూ నీచ రాజకీయాలకు పాల్పడుతున్నారు, జగిత్యాల జిల్లా , ఏకైక వ్యవసాయ ఆధారిత పరిశ్రమ ముత్యంపేట చక్కెర కర్మాగరాన్ని నాశనం చేసిందే బీఆర్ఎస్ ప్రభుత్వం ఆ ప్రభుత్వం కర్మాగార లేఆఫ్ ప్రకటించినప్పుడు బీజేపీ నేతలు ఎక్కడ ఉన్నారని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటీసీ ఆకుల లింగారెడ్డి, మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు పన్నాల మాధవ రెడ్డి, మార్గం గంగాధర్, పిప్పెర రాజేష్, చెర్లపల్లి రాజేశ్వర్ గౌడ్, బుర్ర మహేందర్ గౌడ్, పాల్గోన్నారు.

# సంపూర్ణ తెలంగాణ కోసం బిఆర్ఎస్ పోరాటం



**ప్రజాపక్షం/ఆసిఫాబాద్:** పది ఏండ్ల బంగారు పాలనను పది నెలలో కాంగ్రెస్ ప్రభుత్వం బ్రస్టు పట్టించిందని మాజి ఎంఎల్‌సి నారదాసు లక్ష్మణరావు ఆరోపించారు. శుక్రవారం బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర కమిటి పిలుపు మేరకు జిల్లా కేంద్రంలో నిర్వహించిన దీక్ష దివస్ కార్యక్రమానికి స్థానిక ఎంఎల్‌ఏ కోవా లక్ష్మితో కలిసి హాజరయ్యారు. చిల్డ్రన్ పార్క్‌లోని అమరవీరుల స్థూపం వద్ద పూలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం బస్టాండ్ సమీపంలోని తెలంగాణ తల్లి విగ్రహంకు పూలమాల వేసి అక్కడి నుండి పార్టీ కార్యాలయానికి చేరుకున్నారు. తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాల వేసి నివాళుర్పించారు. అనంతరం పార్టీ జెండా ఆవిష్కరించారు. ఈ సందర్బంగా కెసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. మాజీ ఎంఎల్‌సి మాట్లాడుతూ సంపూర్ణ తెలంగాణ సాధన కోసం పోరాట చేయాల్సిన అవసరం ఉందన్నారు. మళ్లీ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చేది బిఆర్ఎస్ పార్టీ అని ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్ర సాధన కోసం తన ప్రాణాలను పణంగా పెట్టి సాధించిన తెలంగాణ లోని ప్రజల సంక్షేమానికి నిరంతరం కృషిచేసిన కేసిఆర్‌ను ప్రజలు మర్చిపోరని తెలిపారు. రాష్ట్రం కోసం సాహసపేతమైన నిర్ణయం తీసుకున్న కేసిఆర్ చరిత్ర పుటల్లోకి ఎక్కారని పేర్కొన్నారు. నవంబర్ 29 సువర్ణ అక్షరాలతో రాయబడిన రోజని తెలిపారు. ఎంఎల్‌ఏ కోవలక్ష్మి మాట్లాడుతూ ఆరు గ్యారెంటీలు అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం నిర్వీర్యం అయిందని వాటిపై గ్రామాల్లో విస్తృతంగా ప్రచారం చేయాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఎవరికి భయపడేది లేదని, రానున్న స్థానిక సంస్థల్లో సర్పంచులు, ఎంపిటిసి, జడ్‌పిటిసిలతో పాటు ఎంపిపి, జడ్‌పి చైర్మన్ పదవులు బిఆర్ఎస్ కైవసం చేసుకుంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రజలు ఇప్పటికి కేసిఆర్ వైపే ఉన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సరస్వతి, కలాం, వెంకన్న, కలీం, అలీబిన్ హైమద్, కనక యాదవరావు, జగదీష్, శ్రీనివాసరావు, రవి, శ్రీనివాస్, అన్సార్, సాజీద్, అజయ్ కుమార్, నిసార్, హైమద్, సౌందరయ్య, కుందారపు శంకరమ్మ, దూర్పదాబాయి, జిల్లాలోని పార్టీ కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

# ఆర్ఎస్‌పి గురుకులాల పర్యటన అంటే కాంగ్రెస్‌లో వణుకు



**ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి:** డాక్టర్ ఆర్ఎస్.ప్రవీణ్‌కుమార్‌పై అనుచిత వ్యాఖ్యలు చేస్తే ఊరుకునేది లేదు ఖబర్దార్ అని ఎస్సీ ఎస్టీ విధ్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కొంకటి శేఖర్ స్వేరో హెచ్చరించారు. శుక్రవారం కరీంనగర్‌లో మీడియాతో శేఖర్ మాట్లాడుతూ ఆర్ఎస్‌పిపై మానవ తారాయ్ చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక గురుకుల పాఠశాలు అస్వస్థకు గురవుతున్నాయన్నారు. ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ నాయకత్వంలో బిఆర్ఎస్ పార్టీ గురుకుల బాట కోసం ఐదుగురితో ఒక కమిటీ వేసి నిజ నిర్ధారణ చేయాలని నిర్ణయించిందని తెలిపారు. ఈ క్రమంలో కొందరు పే టీం కుక్కలు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్‌పై బురద జల్లే ప్రయత్నం చేస్తున్నారన్నారు. గతంలో సెక్రటరీగా ఉన్నప్పుడు గురుకుల పాఠశాలలను ప్రపంచంలోనే ఉన్నత స్థాయికి తీసుకెళ్లారన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో ఎస్సీ ఎస్టీ బిసి మైనార్టీ గురుకులాలు చాలా తక్కువగా ఉండేవని, తెలంగాణ వచ్చాక ప్రవీణ్ కుమార్ ఆద్వర్యంలో అప్పటి సీఎం కెసిఆర్‌ను ఒప్పించి మెప్పించి వందలాది నూతన హాస్టళ్లను మంజూరు చేయించారన్నారు. మైనార్టీ, బిసిలకు సపరేట్ హాస్టల్స ఉండేలా నూతన హాస్టల్స్‌ను వందలాది మంజూరు చేయించారన్నారు. ఆర్ఎస్‌పిపై పిచ్చి మాటలు మాట్లాడితే ఊరుకోమన్నారు. శాతవాహన ఇంచార్జి చుక్క శ్రీనివాస్, బిఆర్ఎస్‌వి కరీంనగర్ పట్టణ అధ్యక్షుడు బొంకూరి మోహన్, ఎస్సారార్ కళాశాల అధ్యక్షుడు అన్వేష్, శాతవాహన ప్రెసిడెంట్ కళ్యాణ్, విధ్యార్థి నాయకులు సోహెల్, సాధిక్, మహేశ్వరి తదితరులున్నారు.

# సీజ్ చేయబడిన గంజాయి, హష్ ఆయిల్ దహనం



**ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి:** కరీంనగర్ డివిజన్ పరిధిలో ఉన్న కరీంనగర్, పెద్దపల్లి, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల జిల్లాలలోని ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్లలో నమోదైన 41 కేసులలో సీజ్ చేయబడిన గంజాయి, హష్ ఆయిల్‌ను శుక్రవారం కరీంనగర్ డిప్యూటీ కమిషనర్ ఆదేశాల మేరకు ఎదులగట్టెపల్లిలో వెంకటరమణ ఇన్సినిరేటర్స్‌లో దహనం చేశారు. 4 జిల్లాల్లోని 41 కేసులలో సీజన్ అయి 70.642 కిలోల గంజాయి, 800 మిల్లీ లీటర్ల హష్ ఆయిల్‌ను దహనం చేసినట్లు తెలిపారు. దహనం చేయబడిన గంజాయి , హష్ ఆయిల్ విలువ మొత్తంగా రూ.21.66 లక్షలు ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమిషనర్ కె.వరప్రసాద్, జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారులు పి.శ్రీనివాసరావు (కరీంనగర్), ఆర్ .మహిపాల్‌రెడ్డి (పెద్దపల్లి), ఎస్.పంచాక్షరి (రాజన్న సిరిసిల్ల జిల్లా), ఎ.సత్యనారాయణ (జగిత్యాల), అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరిండెంట్ కె.నాగేశ్వర్‌రావు, కరీంనగర్ డివిజన్ పరిధిలోని స్టేషన్ల ఇన్స్‌పెక్టర్లు, సబ్ ఇన్స్‌పెక్టర్లు , సిబ్బంది పాల్గొన్నారు.

# నూకలమర్రి గ్రామానికి సబ్ స్టేషన్ మంజూరు

**ప్రజాపక్షం /వేములవాడ :** వేములవాడ రూరల్ మండలం నూకలమర్రి గ్రామంలో 2 కోట్ల 33 లక్షల 72 వేల రూపాయలతో 33/11 కెవి సబ్ స్టేషన్ ను ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మంజూరు చేశారు. సబ్ స్టేషన్ మంజూరు పట్ల గ్రామస్తులు, రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# జాతీయస్థాయి వర్క్ షాప్ పోస్టర్ ఆవిష్కరణ

**ప్రజాపక్షం/రామగిరి:** మంథని జేఎన్టియు ఇంజనీరింగ్ కళాశాలకు చెందిన మెకానికల్ విభాగం ఆధ్వర్యంలో డిసెంబర్ 6, 7 తేదీలలో అర్తూరోబోటిక్స్ పై జాతీయ స్థాయి వర్క్ షాప్ నిర్వహిస్తున్నారు. వర్క్ షాప్ పోస్టర్ ను శుక్రవారం కళాశాల ప్రిన్సిపాల్ చెరుకు శ్రీధర్ రెడ్డి, అధ్యాపకులు, విద్యార్థులతో కలిసి ఆవిష్కరించారు. రెండు రోజుల పాటు జరిగే వర్క్ షాప్ లో రిజిస్ట్రేషన్ చేయించుకున్న విద్యార్థులకు వారణాసి ఐఐటి వారితో సర్టిఫికెట్ ఇవ్వనున్నట్లు నిర్వహకులు తెలిపారు. ఆర్థినో బోర్డు సహాయంతో ఏడు రకాల రోబోట్స్ తయారు చేయడం నేర్పించనున్నట్టు తెలిపారు. ఈట్టి వర్క్ షాప్ ను ఇంజనీరింగ్ విద్యార్థులు. సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఫ్యాకల్టీ సలహాదారుది స్వప్న, స్టూడెంట్ కోఆర్డినేటర్స్ బి లోకేష్, బి శ్రీనాథ్, వై లావణ్య, ఎం సంగీత, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# రైతు సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయం

**ప్రజాపక్షం/రామగిరి :** రైతుల సంక్షేమమే ధ్యేయంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అహర్నిశలు కృషి చేస్తుందని కమాన్పూర్ పిఎసిఎస్ చైర్మన్ ఇనగంటి భాస్కరరావు అన్నారు. కమాన్పూర్ మండల కేంద్రంలోని పిఎసిఎస్ కార్యాలయం ముందు శుక్రవారం పలువురు బోనస్ పొందిన రైతులతో కలిసి రైతు పండుగ సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు రైతులకు ఇచ్చిన హామీలను ఆచరణలో అమలు చేస్తూ రైతుల మన్ననలు పొందుతుందన్నారు. ఇప్పటికే దాదాపు 80% మందికి రైతులకు రుణమాఫీ జరగగా త్వరలో మిగిలిన 20 శాతం మంది రైతులకు రుణమాఫీ చేసే విధంగా ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. సన్న రకాల ధాన్యాలకు క్వింటాలుకు రూ, 500 చొప్పున బోనస్ రైతులకు అందజేస్తూ వారికి అదనపు ఆదాయాన్ని సమకూరస్తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మద్దతు ధరతో పాటు అదనంగా అందజేస్తున్న బోనస్‌తో రైతులు ఆనంద పరవశం చెందుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ సీ. ఈ. వో తిమ్మరాజు సంతోష్, బోనస్ పొందిన రైతులు, కౌలు రైతులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు ఇంటర్న్ షిప్ సర్టిఫికెట్స్ అందజేత

**ప్రజాపక్షం/పెద్దపల్లి టౌన్ :** పెద్దపల్లి జిల్లాలోని గాయత్రి డిగ్రీ అండ్ పీజీ కళాశాలలో బీకాం ఫైనల్ ఇయర్ చదువుతున్న జి. అంజలి, ఏ.పూజిత, ఏ,, రోహిత్ ఇండియ పోస్ట్ పేమెంట్ బ్యాంక్ పెద్దపల్లి ఆధ్వర్యంలో 45 రోజుల పాటు శిక్షణ పూర్తి చేసుకోవడం జరిగింది. దీనిలో భాగంగా ఇండియ పోస్ట్ పేమెంట్స్ బ్యాంకు పెద్దపల్లి సీనియర్ మేనేజర్ కే.శ్రీనివాస్ అదేవిధంగా కళాశాల కరెస్పాండెంట్ అల్లెంకి శ్రీనివాస్ పాల్గొని శిక్షణ పూర్తి చేసుకున్న విద్యార్థులను అభినందిస్తూ వారికి సర్టిఫికెట్స్ అందజేయడం జరిగింది. ఇండియన్ పోస్ట్ పేమెంట్స్ బ్యాంకు పెద్దపల్లి సీనియర్ మేనేజర్ కే. శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థులు వృత్తి నైపుణ్యాలు పెంచుకో అని రంగాలలో రాణించాలని అదేవిధంగా సైబర్ క్రైమ్స్ పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ పెద్దపల్లి,సిహెచ్ వెంకటేష్,శ్రీధర్, సంతోష్ కళాశాల ప్రిన్సిపాల్ జే .రవీందర్ మరియు లెక్చరర్స్ పాల్గొన్నారు.

# మృతురాలి కుటుంబానికి పరామర్శ

**ప్రజాపక్షం/ముత్తారం :** ముత్తారం మండలంలోని ఓడేడు గ్రామానికి చెందిన రామగిరి కౌసల్య గత కొద్ది రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందగా మృతురాలి కుటుంబాన్ని కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు దాసరి చంద్రమౌళి గౌడ్ తో పాటు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తీగల సత్యనారాయణరావు పరామర్శించారు. ఈ సందర్భంగా మృతురాలి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి మృతురాలి కుమారులు సతీష్, మధులను ఓదార్చి ప్రగాఢ సంతాపం తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

# దీక్షాదివస్‌కు స్వచ్ఛందంగా కదిలిన వేలాది మంది కార్యకర్తలు



**ప్రజాపక్షం/నిజామాబాద్ ప్రతినిధి** :తెలంగాణ ప్రజల కోసం ప్రాణాత్యాగానికి సిద్ధపడ్డ త్యాగధనుడు కేసీఆర్ అని మాజీ మంత్రి ఎమ్మెల్యే ప్రశాంత్‌రెడ్డి, జిల్లా అధ్యక్షులు జీవన్‌రెడ్డి అన్నారు. జిల్లా కేంద్రం లోని టీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన దీక్షాదివస్ కార్యక్రమానికి మాజీ మంత్రి బాల్కొండ ఎమ్మెల్యే ప్రశాంత్‌రెడ్డి, టీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్సీ ఫారుక్‌హుస్సేన్, మాజీ ఎమ్మెల్యేలు బాజిరెడ్డి గోవర్ధన్, బిగాల గణేష్‌గుప్తా, మాజీ జడ్పీ చైర్మన్ దాదన్నగారి విఠల్‌రావు ,సీనియర్ నాయకులు కిషన్‌రావు హాజరయ్యారు. ముందుగా కేసీఆర్ చిత్రప టానికి పాలాభిషేకం చేశారు. రక్తదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి, ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డి, జిల్లా అధ్యక్షులు ఆశ న్నగారి జీవన్‌రెడ్డి మాట్లాడారు. టీఆర్ఎస్ పార్టీని వచ్చే ఎన్నికల్లోపు లేకుండా చేయడం నీ తాతతరం. సిఎం తరం కాదని పీసీసీ అధ్యక్షులు మహేష్‌గౌడ్‌ను హెచ్చ రించారు. ఇంత నీచంగా దేశంలో ఏ ముఖ్యమంత్రి కూడా ప్రజలచే ఇన్ని తిట్లు తిని ఉండలేదని, నికార్సైన సైనికుల లాంటి కార్యకర్తలు కేవలం టీఆర్ఎస్ పార్టీలో కేసీఆర్‌కు మాత్రమే ఉన్నారన్నారు. అధికా రంలో లేకపోయినా ఒక్క పిలుపుతో స్వచ్ఛందంగా వేల మంది కార్యకర్తలు దీక్షాదివస్‌కు రావటం టీఆర్ ఎస్ పార్టీ కార్యకర్తల క్రమశిక్షణ, రేవంత్‌రెడ్డికి రోజులు దగ్గర పడటానికి మా కార్యకర్తలే నిదర్శనం. పది రోజల ముందే దీక్షాదివస్ కార్యక్రమాన్ని ముందే ప్రకటించినప్పటికీ పోటీగా జిల్లాల్లో మంత్రుల పర్యట నలు పెట్టి రేవంత్‌రెడ్డి చిల్లర వేషాలు వేస్తున్నారని మండిపడ్డారు. కేసీఆర్ దీక్ష ఫలితాలే నేడు తెలంగాణ రాష్ట్రంలోని అన్ని వర్గాలు అనుభవిస్తున్నారు. 2001 ఒక్కడిగా తెలంగాణ ఉద్యమాన్ని మొదలుపెట్టిన కేసీ ఆర్ వెంట కోట్లాది మంది ప్రజలు నడిచారని కేసీఆర్ ఒక్కరే ఆ సాహసాన్ని చేసిన త్యాగి ఇస్తామని ఒప్పు కున్న తెలంగాణను ఇవ్వనందుకు ఇంకా చివరి అస్త్రంగా కేసీఆర్ ఆమరణ నిరాహార దీక్షకు పూనుకు న్నారు. కేసీఆర్ సచ్చుడు తెలంగాణ వచ్చుడోననే నినా దంతో కేసీఆర్ నిరాహార దీక్షకు సిద్ధమయ్యారు. ముందుగానే తాను నవంబర్ 29 న దీక్ష చేస్తానని ప్రక టించారు. పోలీసు నిర్బంధంతో కేసీఆర్ దీక్షను ఆపేం దుకు అరెస్ట్ చేసి జైల్లో పెట్టారు. కేసీఆర్‌ను చంపేం దుకు కుట్రలు జరిగాయి. అయినప్పటికీ జైల్లనే నిరా హార దీక్షను చేపట్టి తెలంగాణ రాష్ట్రం ప్రాణాలను పణంగా పెట్టారు. కేసీఆర్ ఆరోగ్యం రోజురోజుకు క్షీణించింది. నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స చేసిన నిరాహార దీక్షను కొనసాగించారు. ఉద్యమకాలంలో అనేక కేసులు ఎదుర్కొన్నామన్నారు. ఏ కార్యకర్తకు కష్టమ చ్చిన పార్టీ మొత్తం మీకు అండగా ఉంటుంది. ఒక్క పిలుపుతో వందల కార్లలో వేల మంది తరలివచ్చారు. ఇంకా నాలుగు మంత్రి పదవులు వచ్చిన కార్యకర్తల ముందు ప్రేమాభిమానాల ముందు తక్కువే. స్వంత డబ్బులతో ఖర్చు పెట్టుకుని పార్టీ కార్యక్రమానికి వచ్చిన మీ అందరూ ఇదే స్ఫూర్తితో కొనసాగాలని కోరుకుంటున్నాను.

# సిపిఎం నాయకుడు సాయిబాబా మృతి



**ప్రజాపక్షం/బోధన్**:సిపిఎం సీనియర్ నాయకుడు కామ్రేడ్ సాయి బాబా అకాల మృతి పార్టీకి, విప్లవ ఉద్యమానికి తీరని లోటని సీపీఎం జిల్లా కార్యదర్శి రమేష్ బాబు అన్నారు. చందూర్ మండల వాసి క్రామేడ్ సాయిబాబా కుటుంబానికి పార్టీ జిల్లా కమిటీ ప్రగాడ సాను భూతి తెలుపుతుందన్నారు. శుక్రవారం ఆయన అంత్యక్రియలు స్వగ్రామం చందూర్‌లో జరుగగా పార్టీ ఏరియా కార్యదర్శి నన్నెసాబ్, ఏరియా నాయకులు లక్ష్మ ణ్, అశోక్, భూమయ్య, గంగాధర్, లక్ష్మీ , కొక్కొండు లు హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి రమేష్ బాబు మాట్లాడుతూ.. సాయిబాబా కుల మతాలకి అతీతంగా చ ందూర్ మండల ప్రజలు ఎదుర్కొంటున్న పోడు భూములు, భగత్ సింగ్ కాలనీలో ఇండ్ల స్థలాల సమస్యలపై కార్మిక, కర్షక, శ్రామిక, పేద ప్రజల సమస్యలపై నిరంతరం రాజీలేని పోరాటాలు నిర్వహిం చారని గుర్తు చేశారు. ఆయన ఆశయ సాధన కోసం కార్యకర్తలు నడుం బిగించాలని కోరారు.

# జాతర ఏర్పాట్ల పరిశీలన

**ప్రజాపక్షం / గొల్లపల్లి** : జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలంలోని మల్లన్నపేట గ్రామంలో డిసెంబర్ 6వ తేది నుండి 29వ తేది వరకు 7వారాల పాటు ఆది, బుధవారాలలో జరగనున్న శ్రీ మల్లిఖా ర్జున స్వామి జాతర ఉత్సవాల సంద ర్భంగా ఆలయాన్ని సందర్శించి జాతరకు సంబంధించిన ఏర్పాట్లను శుక్రవారం జగిత్యాల డిఎస్‌పి రఘుచందర్ పరిశీలిం చారు. ఈ సందర్భంగా డిఎస్‌పి మాట్లా డుతూ జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని, గ్రామంలోని ప్రధాన కూడ లిలో గుడి పరిసరల ప్రాంతాల్లో సిసి కెమె రాలు ఏర్పాటు చేసి ఎలాంటి అవాంఛ నీయ సంఘటనలు జరగకుండా అప్రమ త్తంగా ఉండాలని, భక్తులకు తాగునీటి సౌకర్యం కల్పించాలన్నారు. ఈ కార్యక్ర మంలో ధర్మపురి సిఐ రాం నర్సింహా రెడ్డి, గొల్లపల్లి ఎస్సై చిర సతీష్, బుగ్గారం ఎస్ఐ శ్రీధర్ రెడ్డి, గొల్లపల్లి మార్కెట్ ఆలయ కమిటీ ట్రస్ట్ శాంతయ్య, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# మూఢ నమ్మకాలపై కళా బృందం అవగాహన

**ప్రజాపక్షం / ఇబ్రహీంపట్నం** : మూఢ నమ్మకాలను గుడ్డిగా నమ్ముతూ గ్రామీణ ప్రాంతాల్లోని కుటుంబాలలో అశాంతి నెలకొని దుర్భర జీవితం గడుపుతున్నా రని ఎస్ఐ అనిల్ కుమార్ అన్నారు. ఈ సందర్భంగాఇబ్రహీంపట్నంపోలీస్ స్టేషన్ పరిధిలోని మూడు బొమ్మల మేడిపల్లి గ్రామంలో గురువారం రాత్రి ఎస్ఐఅనిల్ కుమార్ ఆధ్వరయంలో పోలీస్ కళా బృందం గ్రామ ప్రజలకు మూఢ నమ్మకా లతో పాటు పలు అంశాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా మూఢ నమ్మకాలు, ఆత్మహత్యల నివా రణ,పోలీస్‌కళాబృందం నాటికల ద్వారా కళ్లకు కట్టినట్లుగా ప్రదర్శించారు. అనం తరం ఎస్ఐ అనిల్ కుమార్ మాట్లాడుతూ ఈ మధ్యకాలంలో సైబర్ నేరాలు విపరీ తంగా పెరుగుతున్నాయని , మాయ మాటలు నమ్మి మోసపోవద్దనిఅన్నారు. ఈకార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, పో లీ స్‌కళా బృందం, గ్రామస్థులు పాల్గొన్నారు.

# తెలంగాణ ప్రజలు మరో ఉద్యమానికి సిద్ధం

## అల్లునూరు దీక్షా దివస్ సభలో కెటిఆర్

**ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి**:తెలంగాణకు పునర్జన్మని చ్చింది కరీంనగర్ అని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటి ఆర్ పేర్కొన్నారు. కరీంనగర్ ప్రజలు ఉద్యమ స్ఫూర్తి చూప కుంటే తెలంగాణ వచ్చేది కాదని ఆయన స్పష్టం చేశారు. కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం అల్లునూరులో దీక్షా దివస్ సభలో కెటిఆర్ ప్రసంగించారు. 1956 నుంచి 1968 వరకు తెలంగాణకు అన్యాయం జరిగిందన్నారు. 1969 నుంచి తెలంగాణ ఉద్యమం మొదలయ్యిందన్నారు. తొలిదశ ఉద్యమంలో 370 మంది బలిదానం అయ్యారని, 1971 నుంచి 30 ఏళ్ల పాటు మేధావులు, ఉద్యమకారులు ఎదురు చూశారన్నారు.కరీంనగర్ సింహగర్జనతో కెసిఆర్ ఉద్యమబాట పట్టాడన్నారు. పదవులు త్యాగం చేసి 2001లో టిఆర్ఎస్‌ను స్థాపించి రాజీలేని పోరాటం చేశార న్నారు. చావు నోట్లో తలపెట్టి తెలంగాణ సాధించారని కెటి ఆర్ పేర్కొన్నారు. 2001 నుంచి 2014 వరకు ప్రజా ఉద్య మంలో రాజీలేని పోరాటం చేశారన్నారు. చావు నోట్లో తల పెట్టి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించగలిగాడని కొనియా డారు. ఉవ్వెత్తున ఎగసిన ఉద్యమంతో విధిలేని పరిస్థితుల్లో ఆ నాడు కాంగ్రెస్ రాష్ట్రం ఇచ్చిందన్నారు. రాష్ట్రం సా ధించిన ఘనత కెసిఆర్, తెలంగాణ ప్రజలకు దక్కుతుంద న్నారు. సోనియా తెలంగాణ ఇవ్వకుంటే కెసిఆర్ అదు క్కునే పరిస్థితి అని నేడు గద్దెనెక్కిన వారు అంటున్నారని, కెసిఆర్ కాలి గోరుకు సరిపోదని రేవంత్ రెడ్డిని ఉద్దేశించి అన్నారు. ఎక్కడికైనా పోదాం.. ఏడాది పాలన ఎలా ఉందో ప్రజలే చెబుతారన్నారు. ఏదో సాధించినట్లు విజయోత్స వాలు నిర్వహిస్తున్నారని ఎద్దేవా చేశారు. పోలీసులు లేకుండా పోతే వీపు చింతపండు చేసే పరిస్థితి ఉందన్నారు. ఐదేళ్ల కాంగ్రెస్ పాలన కర్కశత్వం వల్ల వందల మంది ఆత్మ బలిదానం చేశారన్నారు. బలిదానాలు ఆపడానికి అనేక రకాల పోరాటం చేశామన్నారు. నేడు అమలుకు నోచుకోని హామీలిచ్చి ప్రజలను పక్కదారి పట్టించే కాంగ్రెస్ ప్రభుత్వ పాలనపై ప్రజలు తిరగబడే రోజులు దగ్గర పడుతున్నాయ న్నారు. ప్రభుత్వ ఒంటెద్దు పోకడలను అడ్డుకట్ట వేసేందుకు ప్రజలు మరో పోరాటానికి సిద్ధం కావాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలపై తెలం గాణ ప్రజలు మరో ఉద్యమానికి శ్రీకారం చుట్టాల్సిన అవ సరం ఆసన్నమైందని, ఇందుకు ప్రజలందరూ సంఘటితం కావాలని పిలుపునిచ్చారు. దీక్షా దివస్ స్ఫూర్తిగా కెసిఆర్ దీక్ష స్ఫూర్తితో పోరుబాటపడదామని పిలుపునిచ్చారు. సభలో పాల్గొన్నా మాజీ మంత్రి, ఎమ్మెల్యే గంగుల కమలా కర్ మాట్లాడుతూ 2001లో ఉవ్వెత్తున ఎగిసి పడిన ఉద్య మానికి తలొగ్గే విధిలేని పరిస్థితుల్లో ఆనాడు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక రాష్ట్రం ఇవ్వక తప్పలేదన్నారు. మాజీ రాజ్యసభ సభ్యుడు బండ ప్రకాష్, మాజీ ఎమ్మెల్యేలు సుంకె రవిశంకర్, రసమయి బాలకిషన్, టిఆర్ఎస్ జిల్లా అధ్య క్షుడు జివి రామకృష్ణరావు, జడ్పి చైర్మన్ కనుమల్ల విజయ, మాజీ సివిల్ సప్లై కార్పోరేషన్ మాజీ చైర్మన్ రవీందర్‌సింగ్ తదితరులున్నారు.

# మంత్రి సీతక్కపై అనుచిత వ్యాఖ్యలు సరికాదు

## ... జైనూర్ ఘటనపై సిఎంతో కల్పిస్తాం

**ప్రజాపక్షం/ జైనూర్** :వాంకిడి మండల కేంద్రంలో గల ఆశ్రమ పాఠశాలలో కలుషిత ఆహారం వలన మృతిచెందిన విద్యార్థిని శైలజ మృతికి కారణం జిల్లా మంత్రి ఆదివాసి మహిళ సీతక్క అని తాను రాజీనామా చేయాలని అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదని రాష్ట్ర గిరిజన కో ఆపరేటివ్ కార్పొరేషన్ చైర్మన్ కోట్నాక తిరుపతి అన్నారు. శుక్రవారం జైనూర్ మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ కార్యా లయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లా డుతూ వాంకిడి గిరిజన ఉన్నత ఆశ్రమ పాఠశాలలో గత నెల 29న కలుషిత ఆహారం తిని వెంటిలేటర్‌పైన చికిత్స పొందుతూ 9వ తరగతి విద్యార్థిని శైలజ మృతిచెందడంతో ప్రభుత్వం వెంటనే స్పందిస్తూ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఎంఎల్‌సి దండే విఠల్, కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొక్కిరాల విశ్వప్రసాద్‌లను మృతిరాలి స్వగృహానికి పంపి కుటుంబ సభ్యులతో జిల్లా ఇంచార్జి మంత్రి సీతక్కతో ఫోన్‌లో మాట్లాడి వారితో ప్రభుత్వం తరపున ఖర్చులకు ఆర్థిక సహాయం అందజేశా రని, జిల్లా కలెక్టర్ వెంటనే ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తూ ప్రొసిడింగ్ ఆడార్ వారికి అందజేయడం జరిగిందని అన్నారు. విద్యార్థిని మృతికి ఆదివాసి మహిళ మంత్రి



సీతక్క కారణం అంటూ వెంటనే రాజీనామా చేయాలని ప్రతిపక్షం, బిఆర్ఎస్ పార్టీ, బిజెపి ఎంఎల్‌ఏ పాల్వాయి హరీష్‌బాబు మాట్లాడం సమంజసం కాదని అన్నారు. ఘటనపై త్వరలో సిఎం రేవంత్ రెడ్డితో ఆదివాసి నాయకు లను, మైనార్టీ నాయకులకు కల్పిస్తామని వారు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్ పార్లమెంట్ ఇంచార్జి సుగుణ,మార్కెట్ కమిటి చైర్మన్ కుడ్మేత విశ్వనాథ్ రావు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు షేక్ ముఖిద్, మాజీ వైస్ ఎంపిపి షేక్ రషీద్, పెందూర్ ప్రకాష్, కనక గంగారాం, మైనార్టీ అధ్యక్షుడు షేక్ ఇస్లాం, పారా గ్రామ అధ్యక్షుడు కుమ్ర భుజంగరావు, తదితరులు పాల్గొన్నారు.

# క్రిస్మస్ వేడుకల కోసం ప్రభుత్వ విప్‌కు ఆహ్వానం



**ప్రజాపక్షం / ధర్మపురి** : డిసెంబర్ 10న జగిత్యాల జిల్లా కేంద్రంలో నిర్వహించనున్న క్రిస్మస్ వేడుకల్లో పాల్గొనాల్సిందిగా కోరుతూ శుక్ర వారం ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మ ణ్ కుమార్‌ను పలువురు చర్చి ఫాదర్లు సాదరంగాఆహ్వానించారు.జగిత్యాలజిల్లా ధర్మపురి ఎ మ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఈ మేరకు వారు మర్యాదపూర్వకం గా కలు సుకుని శాలువాతో సన్మానించి ఆహ్వాన పత్రికను అందజేశా రు.

**ప్రభుత్వ విప్‌ను కలిసిన విద్యాధికారి**:జగిత్యాల విద్యాధికారిగా ఇటీ వల బాధ్యతలు స్వీకరించిన కెలివత్ రాము నాయక్ శుక్రవారం ధర్మ పురిలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో తెలంగాణ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మ ణ్ కుమార్‌ను మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు.

# ఐసిడిఎస్ ఆధ్వర్యంలో సభ

**ప్రజాపక్షం/కొత్తపల్లి**:కరీంనగర్ రూరల్ మండలం దుర్శేడ్ గ్రామం లోని అంగన్‌వాడీ కేంద్రంలో ఐసిడిఎస్ సిడిపివో ఆధ్వర్యంలో శుక్ర వారం సభ నిర్వహించారు. సిడిపివో సబితతో పాటు ఆరోగ్య అధికా రులు మాట్లాడుతూ పౌష్టికాహారం తీసుకోవడం ద్వారా గర్భిణీల ఆరోగ్యంతో పాటు పుట్టబోయే బిడ్డకు మంచి ఆరోగ్యం అందుతుంద న్నారు. పిల్లల పోషణ స్థితి బాల్యవివాహాలు మహిళలపై జరుగుతున్న హింస తదితర అంశాలపై మాట్లాడారు. ఈ సమావేశంలో వైద్యాధికా రిని శోభ, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ నిర్మల, పాఠశాల ప్రధానోపాధ్యా యురాలు జానకీ దేవి, అంగన్‌వాడీ టీచర్లు తదితరులున్నారు

# పిఆర్‌టియు మండల శాఖ ఎన్నిక



**ప్రజాపక్షం/నిజాంసాగర్**: పంచాయతీరాజ్ టీచర్స్ యూనియన్ మహ్మద్‌నగర్ మండల శాఖ నూతన కార్యవర్గాన్ని గురువారం జిల్లా అధ్యక్షులు కుషాల్ ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షు లుగా కలకొండ నారాయణ, ప్రధాన కార్యదర్శి వెంకటరాంరెడ్డిలను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంఇఒఅమర్‌సింగ్, నందల రామచందర్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు రమణ, భాస్కర్‌గౌడ్, లక్క నరహరి, రాష్ట్ర కార్యదర్శి రమేష్, జిల్లా ఉపాధ్యక్షులు జనార్దన్, బాన్సువాడ రూరల్ అధ్యక్షులు నర్వ శ్రీనివాస్,ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## రైతు పండుగ సంబురాలు

### పిఏసిఎస్ చైర్మన్

### ఇనగంటి భాస్కర్ రావు

**ప్రజాపక్షం/రామగిరి:**ఈ నెల 28,29,30 తేదీలల్లో రాష్ట్ర ప్రభుత్వం ఏడాది పాలన సందర్భంగా మహబూబ్ నగర్ జిల్లా ఏమిస్తాపూర్ లో రైతు పండుగ కార్యక్రమాన్ని నిర్వహిస్తోందని ఈ నెల 30 న జరిగే కార్యక్రమంలో సిఎం రేవంత్ రెడ్డి హాజరావుతున్నాడని రైతులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కమాన్ పూర్ ఎఎంసి కార్యదర్శి ఈర్ల సురేందర్ కోరారు. కమాన్ పూర్ మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. కమాన్ పూర్ మార్కెట్ కమిటీ పరిధిలో కమాన్ పూర్, రామగిరి, ముత్తారం మండలాలు ఉన్నాయన్నారు. వీటిలో నిర్వహిస్తున్న కొనుగోలు కేంద్రాలకు ధాన్యం విక్రాయించడానికి అవసరమైన యంత్ర పరికరాలు అందజేయడం జరిగిందన్నారు. దాన్యం విక్రయాల్లో రైతులకు సమస్యలు లేకుండా పర్యవేక్షించడం జరుగుతుందన్నారు. ఇప్పటికే రైతు పండుగ ప్రచారంలో భాగంగా మూడు మండలా ల్లో గల ప్రధాన కూడల్లో ప్లెక్సీలు ఏర్పాటు చేశామని, అలాగే పత్తి కొనుగోళ్లకు రైతులకు మద్దతు ధర లభించేలా గొల్లపల్లి జీ న్నింగ్ మిల్లులో సీసీఐ ద్వారా మద్దతూ ధ రతో కొనుగోళ్లు చేయడం జరుగుతుందానా్నరు. దళారులకు దాన్యం, పత్తి విక్రాయించి మోసపోకుండా ప్రభుత్వం ఏ ర్పాటు చేసిన కేంద్రాల్లో విక్రాయించాలని వాల్ పోస్టర్లు, కర పత్రాల ద్వారా ప్రచా రం నిర్వహించడం జరుగుతుందని తెలియజేశారు. రైతు పండుగ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు.

## రైతుల సంక్షేమం కోరిన ఏకైక ప్రభుత్వం

**ప్రజాపక్షం/ సుల్తానాబాద్ :** తెలంగాణ రాష్ట్రంలో రైతుల సంక్షేమం కోరిన ఏకైక కాంగ్రెస్ ప్రభుత్వమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతుల అభ్యున్నతి కోసం నిరంతరం కృషి చేస్తున్నారని పలువురు రైతులు పేర్కొన్నారు. శుక్రవారం సుల్తానాబాద్ మండలంలోని గర్రెపల్లి సింగిల్ విండో కార్యాలయం కార్యనిర్వాహణ అధికారి నబియోద్దీన్ ఆధ్వర్యంలో రైతు పండుగ కార్యక్రమం పై అవగాహన కల్పించారు. రైతుల సంక్షేమం కోసం ఆలోచించే నాయకుడు ఉండడం వ లన ఇలాంటి ఇబ్బందులు వాటిల్లకుండా పరిధాన్యం కొనుగోలు కేంద్రాలను విజయవంతంగా నిర్వహించడం జరుగుతుందని అన్నారు. దీనికి పెద్దపెల్లి ఎమ్మెల్యే విజయ రమణారావుకు నియోజకవర్గ రై తులు ఎల్లప్పుడు కృతజ్ఞతులుగా ఉంటారని పలువు రైతులు పేర్కొన్నారు. కార్యక్రమంలో భాగంగారైతుల సంక్షేమం కోసం రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమాల గురించి క్షుణ్ణంగా వివరించారు. రైతుల అభివృద్ధిదేంగా వ్యవసాయానికి ప్రోత్సాహం అందించే విధంగా బోనస్ అందజేయడం, రైతులకు ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ చేయడం, తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వ్యవసాయాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసేందుకు తెలంగాణ రాష్ట్రం విలంబిస్తున్న చర్యలను రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు, అధికారులతో పాటు రైతులు పలువురు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి పర్యటన సభా స్థలి పరిశీలన

### కలెక్టర్ కోయ శ్రీ హర్ష,పోలీస్ కమిషనర్



**ప్రజాపక్షం/పెద్దపల్లి ప్రతినిధి :** శుక్రవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష డిసెంబర్ 4న ముఖ్యమంత్రి పాల్గొనే సభా ప్రాంగణం (పెద్ద కల్వల సబ్ స్టేషన్ సమీపంలో) వద్ద జరుగుతున్న ఏర్పాట్లను రామగుండం పోలీస్ కమిషనర్ శ్రీనివాస్ తో కలిసి పరిశీలించారు. ముఖ్యమంత్రి సభా స్థలి వద్ద వాహనాల పార్కింగ్ చేసేందుకు ఎంపిక చేసిన స్థలం పరిశీలించి అక్కడ చేయాల్సిన ఏర్పాట్లపై పలు సూచనలు చేశారు. ముఖ్యమంత్రి పర్యటనకు కట్టుదిట్టంగా భద్రత వ్యవస్థ ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు. ముఖ్యమంత్రి పాల్గొనే సభలో గ్రూప్ 4, ఇతర వివిధ పోటీ పరీక్షలకు కింద ఎంపికైన 9 వేల మది అభ్యర్థులకు ఉద్యోగ నియామక పత్రాలను పంపిణీ చేయడం జరుగుతుందని, ఈ సభలో రుణమాఫీ జరిగిన రైతులు, పెద్ద సంఖ్యలో మహిళలు, ప్రజలు పాల్గొనే అవకాశం ఉన్నందున అవసరమైన ఏర్పాట్లు కట్టుదిట్టంగా చేయాలని కలెక్టర్ తెలిపారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట పెద్దపల్లి రెవెన్యూ డివిజన్ అధికారి బి.గంగయ్య, మున్సిపల్ కమిషనర్ వెంకటేష్, తహసిల్దార్ రాజ్ కుమార్, ఈఈ ఆర్ &బీ భావ్ సింగ్,ఈఈ పంచాయతీ రాజ్ గిరీష్ బాబు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## మార్కెట్ కమిటీ చైర్మన్, వైస్ చైర్మన్‌లకు సన్మానం

**ప్రజా పక్షం /వేములవాడ :** వేములవాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షుడిగా ఎన్నికైన పట్టణానికి చెందిన కనికరపు రాకేష్ ను వారి నివాసంలో శుక్రవారం కరీంనగర్ జిల్లా మేదరి సంఘం నాయకులు పుష్పగుచ్చం అందించి, శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కరీంనగర్ జిల్లా మేదరి సంఘం అధ్యక్షులు మధిర రవీందర్ మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా మేదరి కులాన్ని పాలకులు గుర్తించలేదని, గత ప్రభుత్వాలు సంచార జాతులుగా గుర్తించబడ్డ మేదరి కులాన్ని పట్టించుకోకపోవడం, రాజకీయంగా ఎదగడానికి అవకాశం కల్పించకపోవడం చాలా బాధాకరమని, ప్రజా పాలన అని చెప్పుకునే కాంగ్రెస్ ప్రభుత్వం మేదరి ముద్దుబిడ్డ రాకేష్ ను వేములవాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గా నియమించడం సంతోషకరమైన విషయమని, మేదరి కులాన్ని గుర్తించిన రాష్ట్ర ప్రభుత్వానికి, స్థానిక శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ అలిపి రెడ్డి లచ్చయ్య మాట్లాడుతూ వెనుకబడిపోయిన మేదరి కులాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం గుర్తించడంతోపాటు, మేధరులను అన్ని రంగాల్లో ఆదుకోవాలని, వేములవాడ పట్టణంలో మేదరి కులానికి సంబంధించిన ట్రస్ట్ ఏర్పాటుకు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ సహాయ సహకారాలు అందించాలని, కాంగ్రెస్ ప్రభుత్వానికి ఎప్పటికీ రుణపడి ఉంటామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ జిల్లా అధ్యక్షులు మధిర రవీందర్, జిల్లా గౌరవ అధ్యక్షులు, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఏకుల రాజనర్సు, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ అలిపిరెడ్డి లచ్చయ్య, కరీంనగర్ నగర అధ్యక్షులు ఏకుల రమేష్, రాష్ట్ర సహాయ కార్యదర్శి సిలువేరి సత్యానారాయణ, కొత్తపల్లి మండల అధ్యక్షులు మదిరె గంగాధర్, జిల్లా కోశాధికారి పర్ల రాజు, జిల్లా ప్రచార కార్యదర్శి మొలుగూరి కుమారస్వామి, జిల్లా ఉపాధ్యక్షులు సూరినీడ బాలయ్య, పట్టణ గౌరవ అధ్యక్షులు పిట్టల కనకయ్య, పట్టణ కోశాధికారి ఎనగందుల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## అంతర్రాష్ట్ర కవి సమ్మేళనం పోస్టర్ విడుదల



**ప్రజాపక్షం/పెద్దపల్లి ప్రతినిధి :** ఇదారే అదబే ఇస్లామీ పెద్ద పెల్లి ఆధ్వర్యంలో అంతరాష్ట్ర ముషాయిరా పోస్టర్ ను స్థానిక ఫారెన్ మస్జిద్ లో ఆవిష్కరించడం జరిగిందని ఇదారే ఆదాబే ఇస్లామీ పెద్ద పెల్లి కమిటీ సభ్యులు తెలిపారు. అనంతరం సభ్యులు మాట్లాడుతూ ఈనెల 30వ తేదీన స్థానిక ఎంబి గార్డెన్ లో సాయంత్రం 8 గంటల 30 నిమిషాలకు ఖుద్రతుల్లాహ్ తమ్కీన్ ఆఫాఖీ జ్ఞాపకార్థం ఈ కార్యక్రమం నిర్వహించ బడుతుందనీ, ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పెద్దపల్లి ఎమ్మెల్యే చింత కుంట విజయ రమణారావు, ఉర్దూ కవిత్వం మరియు సాహిత్యానికి ప్రోత్సాహం కల్పించే ప్రాముఖ్యతను తెలియజేస్తూ ఈ కార్యక్రమానికి ప్రముఖ కవులు అనస్ నబీల్, ఫరీద్ మూనీస్, బషారత్ అలీ ఖాన్, రఫీక్ జిగర్ మరియు ఇతర ప్రసిద్ధ కవులు హాజరవుతున్నారని, ఈ కార్యక్రమానికి వచ్చే మహిళల కోసం ప్రత్యేక ఏర్పాట్లు కూడా చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉర్దూ సాహిత్యం పునాదిని వేస్తుందనీ , ఈ కార్యక్రమానికి అందరూ ఆహ్వానితులేనని, కాబట్టి ఈ సమావేశాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఎంఎహెచ్ జావీద్, సయ్యద్ మతీన్ ఉద్దీన్, ఖలీల్ అహ్మద్, ముఫ్తీ ఇస్తేఖాం ఉద్దీన్, ముఫ్తీ ఇంతియాజ్ ఖాన్, మొహమ్మద్ ఆరిఫ్ ఉద్దీన్, సయ్యద్ ఇమ్రాన్ సూఫీ,జమీర్ ఉద్దీన్ తదితరులుపాల్గొన్నారు.మరింతసమాచారంకోసం 970 0924964 ఫోన్ నెంబర్‌లో సంప్రదించాలని కోరారు.

## తెలంగాణ పుట్టుకకు చారిత్రాత్మక రోజుకు కారకుడు కెసిఆర్

### * తెలంగాణ కోసం అన్ని తానై
### *దిక్సూచి లాగా
### * ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్

**ప్రజాపక్షం / రాజన్న సిరిసిల్ల ప్రతినిధి :** రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో బిఆర్ఎస్ జిల్లా పార్టీ ఆధ్వర్యంలో జిల్లా నాయకులు దీక్షా దివాస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథులుగా ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్ హజరయ్యారు. బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు తోట ఆగయ్య, సిరిసిల్ల పట్టణ అధ్యక్షులు జిందం చక్రపాణి, జిల్లా నాయకులతో కలిసి స్థానిక కొత్తబస్టాండ్‌లోని తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం చేసి, పూలమాలలు సమర్పించారు. అనంతరం పాత బస్టాండ్ లోని అమరవీరుల స్థూపానికి నివాళి అర్పించారు. జిల్లా కేంద్రంలోని అంబేద్కర్, గాంధీ, నేతన్న, సర్ధార్ పాపన్న గౌడ్, కొండ లక్ష్మ ణ్ బాపూజీ, చాకలి ఐలమ్మ విగ్రహాలకు పూలమాలలు సమర్పించి ఘన నివాళులు అర్పించారు. అనంతరం సిరిసిల్ల జిల్లా తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన ఫోటో గ్యాలరీని వీక్షించారు. ఈ సందర్భంగా తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో దేశపతి శ్రీనివాస్ మాట్లాడారు. డిసెంబర్ 9 లేకుండా జూన్ 2 లేదని, నవంబర్ 29 దీక్ష రోజున డిసెంబర్ 9 లేకుండా విజయం సాధించిన విజయ దివాస్ తెలంగాణ పుట్టిన రోజని, తెలంగాణ పుట్టుకకు చారిత్రాత్మక రోజుకు కారకుడు కేసిఆర్ అన్నారు. ఎవరూ ఒప్పుకున్న ఒప్పుకోకపోయిన చారిత్రాత్మక సత్యం అన్నారు. అన్ని తానై తెలంగాణ కోసం దీవై నిలబడ్డాడని దిశ చూపించారని దిక్సూచిలాగా నడిపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సెస్ చైర్మన్ చిక్కాల రామారావు, మున్సిపల్ చైర్మన్ జిందం కళా చక్రపాణి, మాజీ జెడ్పి చైర్‌పర్సన్ అరుణ రాఘవరెడ్డి, సిరిసిల్ల మున్సిపల్ కౌన్సిలర్లు, వివిధ మండలాల బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు విద్యార్థి విభాగం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే

**ప్రజాపక్షం/నిజాంసాగర్:** ప్రజా విజయోత్సవాల్లో భాగంగా నిజామాబాద్ జిల్లా ధర్పల్లి మండలంలో పలు అభివృద్ధి పనులకు మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి శంకుస్థాపణ చేశారు. అనంతరం స్థానికంగా ఏర్పాటు చేసిన సభలో పాల్గొని మహిళలు ఆర్ధికంగా పురోగతి సాదించేందుకు మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలతో కూడిన చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేతో పాటు ప్రజా ప్రతినిదులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రైతులకు నష్టపరిహారం మంజూరు

**ప్రజాపక్షం/రామడుగు:**మండల కేంద్రంలోని వాగుపై నిర్మించిన నూతన బ్రిడ్జిపై రాకపోకలను ఇటీవల చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం భూ నిర్వాసిత రైతులను ఒప్పించడమే కాకుండా దగ్గరుండి పనులు పూర్తి చేసి ప్రారంభించిన విషయం తెలిసిందే. ఈ మేరకు నిర్వాసితులకు ఇచ్చిన మాట ప్రకారం పరిహారంగా ప్రభుత్వం నుంచి వారికి రావాల్సిన ఒక కోటి యాభై నాలుగు లక్షల డెబ్బై మూడు వేల రూపాయలను అధికారులతో మాట్లాడి శుక్రవారం మంజూరు చేయించి తన నిబద్ధతను చాటుకున్నారని మండల కాంగ్రెస్ అధ్యక్షుడు జవ్వాజి హరీష్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సంధర్భంగా భూ నిర్వాసిత రైతులు ఎమ్మెల్యే సత్యంకు ధన్యవాదాలు తెలియజేశారు.

## జెసిబితో కుంట చదునుపై అధికారులకు ఫిర్యాదు

**ప్రజాపక్షం/శంకరపట్నం:**శంకరపట్నం మండలం కొత్తగట్టు గ్రామంలోని బోరుకుంటలో జెసిబితో చదును చేసిన సంఘటనపై శుక్రవారం డిప్యూటీ తహసీల్దార్ మల్లేశంకు మత్స్యకారులు ఫిర్యాదు చేశారు. కొత్తగట్టు గ్రామంలోని బూరుకుంటను ఇదే గ్రామానికి చెందిన రామగిరి మురళి అనే వ్యక్తి కుంట తూము వద్ద కొంత తొలగించి కుంటలో జెసిబితో మట్టి చదును చేస్తుండగా 15 రోజుల క్రితం అడ్డుకున్నామని తెలిపారు. కాగా గురువారం రాత్రి చేపల పెంపకం చేపడుతున్న ఊరుకుంట మత్తడి వద్ద జెసిబితో తొలగించి కొంత మేర కుంటలో భూమిని ఆక్రమించుకునేందుకు చదును చేవారని, అతనిపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేశారు. కాగా ఈ సంఘటనపై సాగునీటి శాఖ అధికారులకు సైతం మత్స్యకారులు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు పత్రం స్వీకరించిన డిప్యూటీ తహసీల్దార్ మల్లేశం విచారణ చేయాలని ప్రభుత్వ భూమిని ఆక్రమించుకుంటున్న వ్యక్తి నుంచి అక్రమణకు గురికాకుండా చర్యలు తీసుకోవాలని మత్స్యకారుల సంఘం గ్రామ అధ్యక్షుడు ఎడ్ల తిరుపతి, పిట్టల సమ్మయ్య, ఎడ్ల సంపత్, పప్పు రాజు మత్స్సకారులు కోరారు.

## ఉపాధ్యాయుల నిరసన




**ప్రజాపక్షం/ ముత్తారం :** 010 పద్దు ద్వారా వేతనాలు చెల్లించాలని ఉపాధ్యాయులు భోజనం విరమం సమయంలో ప్లకార్డు ప్రదర్శించి నిరసన తెలిపారు. పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలంలోని దర్యాపూర్ మోడల్ పాఠశాలలోని పనిచేస్తున్న ఉపాధ్యాయులు శుక్రవారం సాధన సమితి ఆధ్వర్యంలో భోజనం విరామం సమయంలో 010 పద్దు ద్వారా వేతనాలు చెల్లించాలని ప్ల కార్డులు ప్రదర్శించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సాధన సమితి సభ్యులు శ్రీనివాస్ మాట్లాడుతూ మాడల్ పాఠశాల ఉపాధ్యాయులకు 010 ద్వారా వేతనాలు చెల్లించాలని నిరసన కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందన్నారు. ఈ నిరసన కార్యక్రమంలో ఉపాధ్యాయులు కృష్ణవేణి, శ్రీనివాస్, శాంతి, చైతన్య, సునీత, రాజగోపాల్ నిర్మల తోపాటు తదితరులున్నారు.

## ఏపుగా పెరిగిన మొక్కలు అగ్నికి ఆహుతి

**ప్రజాపక్షం/ఎడపల్లి:**ఏపుగా పెరిగిన మొక్కలు అగ్నికి ఆహుతైన ఘటన శుక్రవారం నిజామాబాద్ జిల్లా ఎడపల్లి మండలంలో చోటు చేసుకుంది. గుర్తు తెలియని దుండగులు నిప్పు పెట్టడంతో ఎడపల్లి మండలం బషిర్‌ఫారం వద్ద నిజామాబాద్ బోధన్ ప్రధాన రహదారి ఢీవైడర్ మధ్యలో ఏపుగా పెరిగిన మొక్కలు కాలిపోయాయి. ప్రభుత్వం అడవుల పెంపకానికి కృషి చేస్తుంటే ఇలాంటి ఘటనలు ప్రభుత్వ లక్ష్యానికి ఆమడ దూరంలో నిలుపుతుంది. మొక్కలకు నిప్పు పెట్టిన వారిపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.